VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 3 సంచిక: 355, పేజీలు - 08

శుక్రవారం, ఏప్రిల్ 12, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## వర్ధమాన సూపర్ పవర్‌గా భారత్

- భారత్ చైనా సంబంధాలపై మోదీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల వేళ భారత్, చైనా సరిహద్దు వివాదాలు, సంబంధాలపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య స్థిరమైన, శాంతియుత సంబంధాలు ఈ ప్రాంతానికే కాదు, ప్రపంచానికీ కీలకమని మోదీ వ్యాఖ్యానించారు. భారత్-చైనాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభన దౌత్య, సైనిక స్థాయిల్లో సానుకూల, నిర్మాణాత్మక చర్చల ద్వారా పరిష్కారం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. న్యూయార్క్‌కు చెందిన'న్యూస్ వీక్' మేగజీన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా భారత్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరని, ఆర్థిక వ్యవస్థ శరవేగంతో దూసుకెళుతోందని తెలిపారు. దౌత్యపరంగా, శాస్త్రీయంగా,

6లో ▶

## 140 కోట్ల ప్రజల మద్దతుతో గెలిచేది మోదీనే

### - కిషన్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతి, మతకల్లోలాలే ఉంటాయన్నారు కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. దేశానికి సుస్థిరమైన పాలన అందించడానికి నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేయడానికి ప్రజలు సిద్ధంగా

6లో ▶

# గల్లంతయిన బీఆర్ఎస్ ఓటు బ్యాంక్

## - కేసీఆర్‌కు దారేది.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయ పార్టీ బలంగా ఉంది అని చెప్పుకోవాలంటే అందరూ చూసే ఒకే ఒక్క పాయింట్ ఆ పార్టీకి ఎంత ఓటు షేర్ ఉంది అనే. ఈ ఓటు షేర్ అనేది రాజకీయ వ్యవహారిక భాషలో ఓటు బ్యాంక్ అని చెప్పుకోవచ్చు.పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే వారందర్నీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. ఓటు బ్యాంక్ ఉన్న పార్టీకే విలువ ఉంటుంది. ఈ ఓటు బ్యాంక్ ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో క్రియేట్ చేసుకుంటూ ఉంటాయి. కులం, మతం, ప్రాంతం, భావోద్వేగ అంసాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే.

### కులాల బలంతో పార్టీల ఓటు బ్యాంకుల

ప్రస్తుతం దేశంలో అయినా రాష్ట్రాల్లో అయినా రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే కులాల సపోర్టుతోనే. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరు శాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది.

### భిన్నమైన స్ట్రాటజీతో రాజకీయ తెరపైకి వచ్చిన బీఆర్ఎస్

కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు కుల బలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని అంతే ప్రాంత భావనతో అయితే ఏకపక్ష విజయాలు వస్తాయి ప్రజలంతా ఓటు బ్యాంక్ అవుతారని అనుకున్నారు. అందుకే ప్రజల్లో నిగూఢంగా ఉన్నా తెలంగాణ వాదాన్ని అందుకున్నారు. ఒడిదుడుకులు అయినా ఆయన ముందుకు సాగారు. విజయంతం అయ్యారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే విజయాస్త్రం. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు.

### ఇప్పుడు రివర్స్

కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమయ్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది.

### ప్రత్యేకంగా ఒక్క సామాజికవర్గాన్ని కూడా ఓటు బ్యాంక్‌గా మల్చుకోలేకపోయిన కేసీఆర్

గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. రెడ్డి వర్గానికి కేసీఆర్ చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆయన కేబినెట్‌లో ఆరుగురు రెడ్డి మంత్రులు ఉండేవారు. కానీ వారంతా సంప్రదాయకంగా కాంగ్రెస్ మద్దతుదారులు. సెంటిమెంట్ కారణంగా బీఆర్ఎస్‌కు మద్దతిచ్చారు. మళ్లీ కాంగ్రెస్ వైపు వెళ్లిపోయారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచిందేమీ లేదంటే వారు ఎంత దూరమయ్యారో అర్థం చేసుకోవచ్చు. చివరికి బీసీల్లోని ప్రధాన సామాజికవర్గాలను కూడా కేసీఆర్ కొన్ని కీలక నిర్ణయాలతో దూరం చేసుకున్నారు. ముదిరాజ్ లాంటి పెద్ద సామాజికవర్గానికి అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదు. పద్మశాలీలకు కూడా టికెట్లివ్వలేదు. పైగా గెలవలేరని అందుకే ఇవ్వలేదని మొహం మీదనే చెప్పారు. దాంతో 26.25 లక్షలున్న ముదిరాజుల ఓట్లలో అత్యధికం బీఆర్ఎస్ కు దూరమైంది. అలాగే 11.80

6లో ▶

## మేనిఫెస్టోలపై ఎడతెగని కసరత్తు

### - ఏపీ రాజకీయ పార్టీలు ఎందుకు లేట్ చేస్తున్నాయి.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు అంటే రాజకీయ పార్టీలు ఖచ్చితంగా మేనిపెస్టోలు విడుదల చేస్తాయి. ఇటీవలి కాలంలో నియోజకవర్గ స్థాయి మేనిఫెస్టోలు కూడా అభ్యర్థులు విడుదల చేస్తున్నారు. అలాంటిది రాష్ట్ర స్థాయి మేనిఫెస్టో అంటే ఇంకా ఎన్నో అంచనాలు ఉంటాయి. పైగా ఎన్నికలు అంటే ఉచిత పథకాల క్రియేటివిటీ చూపించడం అన్నట్లుగా మారిపోవడంతో ప్రజలు కూడా ఎవరు ఏ హామీలు ఇస్తారన్నదానిపై ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. ఏపీలో రెండు ప్రధాన పార్టీలు ఇంత వరకూ మేనిఫెస్టోను విడుదల చేయలేదు. ఎన్డీఏ కూటమి ఉమ్మడి మేనిఫెస్టోపై కసరత్తు చేస్తోంది. వైసీపీ కూడా అదే పని చేస్తోంది. కానీ ఎప్పుడు ప్రకటిస్తారో స్పష్టత లేకుండా పోయింది.

### వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటున్న పార్టీలు

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల మేనిఫెస్టో విడుదలపై ప్రధాన పార్టీలు వాయిదాల పర్వం కొనసాగిస్తున్నాయి. రేపోమాపు అంటున్నాయే తప్ప ఎప్పుడు విడుదల చేస్తాయో చెప్పడం లేదు. ఎవరు ముందు ప్రకటిస్తే వారిని చూసి కాపీ కొట్టే ఆలోచనలో ఇరు పార్టీలు

6లో ▶

## దుమ్మురేపిన బిర్యానీ ఆర్డర్లు

### - సెకండ్ ప్లేస్‌లో హలీమ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బిర్యానీ దేశ వ్యాప్తంగా ఫేమస్. ప్రాంతాలను బట్టి అక్కడి సంప్రదాయ వెరైటీ రెసిపీలు ఉండొచ్చు. కానీ, బిర్యానీ మాత్రం ప్రాంతాలతో సంబంధం లేకుండా ఆల్ టైం అందరి ఫేవరేట్ డిష్ గా

6లో ▶

## మేమిద్దరం కలిసొచ్చామంటే సూపర్ డూపర్ హిట్

- అమలాపురంలో ప్రజాగళం
- వారాహి విజయభేరి సభ
- అడ్డు వస్తే సైకిల్ తో తొక్కుకుంటూ పోతామన్న చంద్రబాబు
- గ్లాసును పగులగొట్టాలని చూస్తే పదునెక్కుతుందని వ్యాఖ్య



**అమలాపురం (ప్రశ్న న్యూస్)** అమలాపురం క్లాక్ టవర్ సెంటర్ వద్ద నిర్వహించిన ప్రజాగళం-వారాహి విజయభేరి సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. ఇవాళ తాము ప్రజల కోసం వచ్చామని వెల్లడించారు. అనుభవం ఉన్న నేను ప్రజలకు సేవ చేయాలన్న

6లో ▶

## కవితను అరెస్ట్ చేసిన సీబీఐ

### - ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో సంచలనం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇప్పటికే అరెస్టయి ఈడీ జ్యుడీషియల్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్ తగిలింది. లిక్కర్ స్కాం కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ఇప్పటికే కోర్టు కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించగా ఆమె ప్రస్తుతం తీహార్ జైలులోనే ఉన్న విషయం తెలిసిందే.

6లో ▶

## తెలంగాణలో వాలంటీర్ తరహా వ్యవస్థ

- వాలంటీర్స్ తరహాలో ఇందిరమ్మ కమిటీలు
- నెలకు రూ.6వేల జీతం
- తెలంగాణ సీఎం కీలక నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్ల అంశం రాజకీయంగా దుమారం రేపుతోంది. ఇప్పుడు తెలంగాణలోనూ అలాంటి వ్యవస్థ ఏర్పాటుకు సీఎం రేవంత్ నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ఇందిరమ్మ కమిటీలను చేయబోతోంది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఈ కమిటీల ద్వారానే ప్రతి ఇంటికీ చేరనున్నాయని ఆయన ప్రకటించారు. ఏ పథకానికైనా లబ్ధిదారులను ఈ కమిటీల ద్వారానే ఎంపిక చేస్తారు. ఒక్కో కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. కమిటీలోని ఒక్కో సభ్యుడికి నెలకు రూ. 6 వేల గౌరవ వేతనం ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80 వేల మందిని కమిటీల సభ్యుడిగా నియమిం

6లో ▶

## మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్



### - జగన్ పై షర్మిల కీలక వ్యాఖ్యలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం జగన్ పై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. జాబు కావాలంటే బాబు రావాలని చంద్రబాబు గతంలో మోసం చేశారని ఇప్పుడు జాబు రావాలంటే జగన్ కావాలని

6లో ▶

## పూలే ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు

### - కాంగ్రెస్ ఏమీ చేయలేదన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బడుగు, బలహీన వర్గాలకు చిరస్మరణీయమైన సేవలతో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే పూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి

6లో ▶

# మంథని నియోజకవర్గంలో అట్టడుగు కులాల రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగుతా.

- మహనీయులను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే.
- తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భయబ్రాంతులుకు గురి చేస్తోంది.
- రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నరు.





**మంథని (ప్రశ్న న్యూస్ )**పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 197 వ జయంతి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఏప్రిల్ మాసం అంటేనే మహానీయుల మాసంగా. గుర్తుంచుకోవాలన్నారు ఈ మాసంలోనే దొడ్డి కొమురయ్య, బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వంటి మహానీయులు జన్మించారన్నారు. వీరంతా సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేశారని, అలాంటి మహానీయులను స్మరించుకోవడం మనందిరి బాధ్యత అన్నారు. మహానీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహానీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నారు. మహానీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. చదువు లేక పోవడం వల్లే అజ్ఞానంతో మనుషులం అనే విషయాన్ని మరిచి పోతున్నామని. చదువు వల్ల అవమానాలు అర్థమవుతాయని 1848వ సంవత్సరంలో మహాత్మాజ్యోతిబాపూలేకు ఎదురైన ఒక సంఘటన మన దేశ భవిష్యత్తును మార్చిందన్నారు. ఈ దేశంలో అక్షరాలకు దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జ్యోతిబాపూలే చరిత్రను అద్యాయనం చేసి గురువుగా స్వీకరించారన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలతో రాజ్యాంగంలో విద్యను హక్కుగా చేశారన్నారు. మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇంకా బానిసలుగా ఉండటానికి కారణం పూలే, అంబేద్కర్ చరిత్రలు తెలియక పోవడమేనన్నారు. మూడు ఓట్లు ఉన్నవారే రాజ్య మేలు తున్నారు నాకు కుర్చీలు, అధికారం ముఖ్యం కాదని, ఈ నియోజకవర్గంలో అధికంగా ఉన్న జాతులకు రాజ్యాధికారం తీసుకు రావాలన్నదే నా లక్ష్యమన్నారు. మహాత్మాపూలేను అవమానించడంతో పాటు బాబా అంబేద్కర్, కొమురంభీం మహానీయుల విగ్రహాలను పెట్టకుండా పోలీస్టేషన్‌లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సాగునీరు లేక పంటలు ఎండుతున్న రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నారన్నారు. అధికారులు శాశ్వతంగా ఒకే ఊరిలో ఉద్యోగం చేయరని. ఉద్యోగం మాత్రమే శాశ్వతం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని పట్టించుకోకుండా ఇలా వ్యవహరించడం సరికాదని ఇది సమాజానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు. తమకు కూడా రాజ్యాంగంలో ఉన్న హక్కుల గురించి తెలుసు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీ సీ విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సంబరాలు.



**మంథని( ప్రశ్న న్యూస్ )** విద్యుత్ బీసీ అధికారులు శ్రేయోభిలాషుల సమక్షంలో ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది మంథని జ్యోతిరావు పూలే చౌకు వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే కు పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఆ తర్వాత మన మంథని డివిజన్ ఆఫీస్ లో జ్యోతిరావు పూలే పటానికి పూలమాల వేసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది మంథని డివిజన్ ఉద్యోగ సంఘాల సలహాదారులు మంథని ఎ ఇ మల్లయ్య సమల శ్రీనివాస్, మల్లేశం, పల్లికొండ కుమారస్వామి, శివ సంతోష్ మాట్లాడుతూ దేశంలో గొప్ప సాంఘిక సంస్కర్త సామాజిక విప్లవకారుడు, కులవ్యక్ష కు అంటరానితనంపై పోరాడిన పోరాట యోధుడు, మహిళలకు విద్య హక్కులకై ఉద్యమమే చేసిన అట్టడుగు



వర్గాల ఆశా జ్యోతి, పీడిత బడుగు బలహీన వర్గాల పితా మహుడు, పేద ప్రజల బాంధవుడు విద్యా వేత్త, సంఘ సంస్కర్త కు. ఘనంగా నివాళులు అర్పించినారు

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరుపుకున్న భారతీయ జనతా పార్టీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మానవత్వం మూర్తి సమాజంలో సమానత్వం కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే 198వ జయంతిని వివేకానంద నగర్ డివిజన్లోని రిక్షా పిల్లర్స్ కాలనీ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కొడదాల నరేష్, ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారని వెనుకబడిన మాలి కులానికి చెందిన జ్యోతిరావు పూలే చిన్న వయసులోనే అవమానాలు పొంది మనుషుల మధ్య ఉన్న సాంఘిక తేడాలను గుర్తించి వాటి నిర్మూలల కోసం పోరాటం చేసిన మహాయోధుడు అని తెలియజేశారు. వెనుకబడిన కులాలకు అక్షర జ్ఞానాన్ని అందించిన మొట్ట మొదటి టీచర్ జ్యోతిరావు పూలే అనే డాక్టర్ నరేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ రవీంద్రరావు, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు అసెంబ్లీ కన్వీనర్ కన్వీనర్భూషణ్ చారి, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు మనోజ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్ధనలు

- రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** త్యాగం ,దయ ,సానుభూతి, క్రమశిక్షణ, దానాగుణాలను నేర్పే పవిత్ర రంజాన్ మాసం చివరి రోజు ఈద్ – ఉల్– ఫితర్ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నయీమ్ నివాసంకు కార్పొరేటరర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ ,తో కలిసి పవిత్ర మాస రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్,సత్యనారాయణ,గణపతి,లక్ష్మణ్ యాదవ్, రవీందర్, తరులు పాల్గొన్నారు.

## పూలే చిత్రటానికికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోని గాంధీ చౌక్ ఆవరణలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.సమాజంలో పాతుకుపోయిన మూఢత్వాన్ని ఎదిరించి, స్త్రీ విద్య కోసం నిరంతరం తపించిన ఆధునిక సామాజిక ఉద్యమకారుడు సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే జీవితం అందరికి ఆదర్శం అని కొనియాడారు కార్యక్రమములో మంథని మండల కాంగ్రెస్ నాయకులు మంథని ఎంపీపీ కొండ శంకర్.వడ్నాల శ్రీనివాస్. నూకల బానయ్య. పోలి శివ. చొప్పకట్ల హనుమంతు. ఎరుకల ప్రవీణ్. గోట్టికారి కిషన్. రవితేజ గౌడ్. సురేందర్ రెడ్డి.బండారి ప్రసాద్.బూడిద శంకర్.రామ్ రాజశేఖర్. మంథని సత్యం. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతోత్సవము



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని తపస్వి ఫౌండేషన్ అనాధ శరణాలయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూట్స్, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించిన ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప మహనీయుడు అని అన్నారు. సమాజంలో తరతరాలుగా అణగారిన వర్గాల సర్వతోముఖాభి వృద్ధికై 'సత్యశోధక్ సమాజ్' ను ఏర్పాటు చేసి ఈ వర్గాల అభ్యున్నతికోసం కృషి చేసిన గొప్ప మానవతా వాదిగా అభి వర్ణించారు. మానవుడు సర్వతోముఖాభి వృద్ధి చెందాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమని భావించి శూద్రులకు, అతిశూద్రులకు ముఖ్యంగా మహిళల అక్షరాస్యతకై విశేషమైన కృషి చేశారు.తన భార్య సావిత్రి బాయి పూలేకు విద్య నేర్పించి తదనంతరం ఉపాధ్యాయ శిక్షణనిప్పించి 1848లో మహిళలకు తొలి మహిళా పాఠశాలను ఏర్పాటు చేశారు. అలా సావిత్రిబాయి పూలే మనదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని అయ్యారని గుర్తు చేశారు. అపై దాదాపుగా మరో 52 పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.పూలేకు చిన్న నాటి నుంచి ఛత్రపతి శివాజీ, జార్జ్ వాషింగ్టన్ ల జీవితాలు ప్రభావితం చేశాయని, థామస్ రచించిన మానవహక్కుల పుస్తకం అతని ఆలోచనలను పదునెక్కించాయన్నారు. మహాత్మా పూలే రచయితగా, సంపాదకుడిగా ఈ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, అంటరాని తనానికి వ్యతిరేకంగా చైతన్యం కలిగించారు.అతను బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారు. అలాగే వితంతువులయిన మహిళలకు పునర్వివాహాలకై ప్రజలలో చైతన్యం కలిగించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు శ్రీమతి చందు శాంతి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, శివరామకృష్ణ, ధర్మసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న ముస్లిం సోదరులు

- సాయినగర్ కమాన్ వద్ద ప్రత్యేక ప్రార్థనా స్థలం కేటాయించండి
- అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ముస్లిం సోదరుల విజ్ఞప్తి



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి సాయినగర్ కమాన్ సమీపంలో గురువారం పవిత్ర రంజాన్ పర్వదినోత్సవ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కమాన్ సమీపంలో గల స్థలంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుయజేసి తాము గత 20 ఏళ్లుగా సాయినగర్ కమాన్ సమీపంలో గల ప్రభుత్వ స్థలంలోనే రంజాన్, బక్రీద్ పండగల రోజున ప్రార్థనలు చేసుకుంటున్నామని, తమకు ఈ ప్రభుత్వ స్థలాన్ని ఈద్గా, ముస్లిం కమ్యూనిటీ హాల్, ఉర్దూ పాఠశాల కోసం మంజూరు చేయించాలని గతంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కొలన్ నీల గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ఆర్డీవో, ఎమ్మార్వోలను ఎన్నో వినతిపత్రాల ద్వారా కోరామని, ఈ ప్రభుత్వ స్థలాన్ని ముస్లిం కమ్యూనిటీకి మంజూరు చేయాలని పత్రికాముఖంగా మరోసారి కోరుతున్నామన్నారు. ముస్లిం మతంలో రెండు రకాల వారు ఉంటారని, ఒకరికి ప్రార్థన చేసుకోవడానికి సాయినగర్ డబల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద స్థలం ఇచ్చామని చెబుతున్నారని, రెండవ వారిలో తమకు సాయినగర్ కమాన్ సమీపంలో ప్రార్థన స్థలం కేటాయించాలని గత 20 ఏళ్ల నుండి పోరాడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మేయర్, రెవెన్యూ అధికారులు స్పందించి సాయినగర్ కమాన్ సమీపంలో గల ప్రభుత్వ స్థలాన్ని ముస్లింల ప్రార్థనా మందిరం కోసం కేటాయించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షీద్విక్, సలీం, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లోని ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినోత్సవం సందర్భంగా గురువారం భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి వారందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరు సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని, అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోనీ రాజాగృహా లో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఇర్ఫాన్. ఆసిఫ్ ఖాన్. ఖలీల్ ఖాన్ నజీర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి తొలి అడుగు

**- ఈ నెల 20 నుంచి హెచ్‌సీఏ సమ్మర్ క్యాంప్‌లు**

**- 25 కేంద్రాల్లో 30 రోజుల పాటు ఉచితంగా క్రికెట్ శిక్షణ**

**- హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడి**




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో మెగా సమ్మర్ క్రికెట్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నారు. తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి కట్టుబడుతూ, పేద క్రికెటర్ల కోసం హెచ్‌సీఏ చరిత్రలో తొలిసారి వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు సిద్ధమవైంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 కేంద్రాల్లో 30 రోజుల పాటు కనీసం 2500 మంది క్రికెటర్లకు నిపుణులైన కోచింగ్ సిబ్బందితో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. హెచ్‌సీఏ శిక్షణ శిబిరంలో ఉచిత క్రికెట్ శిక్షణ కోసం ఈ నెల 15 నుంచి ఔత్సాహిక క్రికెటర్లు పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. మేరకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు దేవరాజు, దల్జీత్ సింగ్, శ్రీనివాసరావు, బసవరాజు, సునీల్ అగర్వాల్, సీఈవో సునీల్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

### ప్రతి జిల్లాకు రూ. 15 లక్షలు..

తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి హెచ్‌సీఏ కట్టుబడి ఉంది. వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణ కోసం ప్రతి జిల్లా క్రికెట్ సంఘానికి ఇప్పటికే రూ. 15 లక్షల నిధులు విడుదల చేశాం. ప్రతి జిల్లాలో మూడు కేంద్రాల్లో క్రికెట్ క్యాంప్ నిర్వహిస్తున్నాం. ప్రతి శిక్షణ కేంద్రానికి రూ. 5 లక్షలు వెచ్చించనున్నాం. ప్రతి శిక్షణ కేంద్రంలో 80-100 మంది వరకు ప్రవేశాలు ఇవ్వనున్నాం. శిక్షణ సమయంలో 30 రోజుల పాటు క్రికెటర్లకు పౌష్టికాహారం సైతం అందించనున్నాం. వేసవి శిక్షణ శిబిరాలను దీర్ఘకాలంలో క్రికెట్ అకాడమీలుగా రూపుదిద్దనున్నాం. ఏ జిల్లాలోనైనా నిపుణులైన కోచ్‌లు, ఫిజియోలు అందుబాటులో లేకుంటే హెచ్‌సీఏ ఆధ్వర్యంలో ఎన్ఐఎస్ కోచ్‌లు, ఫిజియోలను జిల్లా కేంద్రాలకు పంపిస్తాం. సమ్మర్ క్యాంప్ అనంతరం జిల్లా జట్లను ఎంపిక చేసి హైదరాబాద్‌లో జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాం. జింఖానా తరహా క్రికెట్ మైదానాలను హైదరాబాద్‌లో మరో నాలుగు ఏర్పాటు చేసేందుకు హెచ్‌సీఏ ఆలోచన చేస్తుంది.

### విద్యుత్ సమస్యకు పరిష్కారం..

ఉప్పల్ స్టేడియం విద్యుత్ సమస్యకు హెచ్‌సీఏ పాలకమండలి పరిష్కారం తీసుకొచ్చింది. హెచ్‌సీఏ ఎన్నడూ విద్యుత్ బకాయిలు పడలేదు. రూ.1.67 కోట్లకు సంబంధించిన నోటీసులు కేవలం సర్ చార్జీలకు సంబంధించిన అంశం. సర్‌ఛార్జీలపై మినహాయింపు కోసం గత హెచ్‌సీఏ పాలకమండలి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపింది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడల పట్ల ఔత్సాహికంగా ఉన్నారు. దీంతో మేము సైతం సర్‌ఛార్జీల మాఫీ కోసం సీఎంతో సంప్రదింపులు జరపాలని అనుకుంటున్న తరుణంలో విద్యుత్ శాఖ అధికారులు మ్యాచ్‌కు ముందు ఎటువంటి సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇది పూర్తిగా ఊహించని పరిణామం. సీఏంఓ అధికారులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల చొరవతో ప్రస్తుతం ఈ సమస్యకు పరిష్కారం లభించింది. హెచ్‌సీఏ ఇప్పటికే తక్షణ చెల్లింపుగా రూ. 15 లక్షలు జమ చేసింది. మిగిలిన మొత్తాన్ని మూడు నెలల్లో మూడు విడతలుగా చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. ఇక నుంచి ఉప్పల్ స్టేడియానికి విద్యుత్ సరఫరా అంశంలో ఎటువంటి అంతరాయం ఉండబోదు.

### ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ..

ఉప్పల్ స్టేడియం తెలంగాణకు గర్వకారణం. కాలానుగుణంగా స్టేడియాన్ని ఎప్పటికప్పుడు ఆధునీకరిస్తూనే ఉన్నాం. 2023 ఐసీసీ వరల్డ్‌కప్ సమయంలో స్టేడియంలో నూతన పైకప్పు, సీటింగ్, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. స్టేడియం లోపల ప్రేక్షకుల సౌకర్యం కోసం టాయిలెట్లు, కార్పొరేట్ బాక్స్ రూమ్‌లు, జనరల్ స్టాండ్స్, లిఫ్టులు, లాంజ్‌లను ఆధునీకరించాల్సి ఉంది. దీని కోసం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించాం.

ఐపీఎల్ సీజన్ ముగిసిన అనంతరం ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు మొదలుపెట్టనున్నాం. ఉప్పల్ స్టేడియం ప్రస్తుత సామర్థ్యం 39 వేలు. అవసరమైతే స్టేడియం సీటింగ్ సామర్థ్యం పెంపు అంశం సాధ్యాసాధ్యాలపై ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకునే యోచనలో అపెక్స్ కౌన్సిల్ ఉంది. హైదరాబాద్‌లో క్రికెట్ మ్యాచ్‌కు ఉన్న డిమాండ్ దృష్ట్యా కనీసం లక్ష మంది సామర్థ్యంతో కూడిన స్టేడియం అవసరం. అన్నీ అనుకూలిస్తే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరో నూతన స్టేడియం నిర్మాణానికి సైతం సిద్ధంగానే ఉంది.

# దేశంలోనే గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

**- డాక్టర్ దాసి నాగరాజు**



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** భారతదేశంలోకెల్లా గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు కొనియాడారు. గురువారం జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకుని నిజాంపేట్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటం వద్ద నివాళు లర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ సామాజిక న్యాయం, కులవివక్ష, అంటరానితనం నిర్మూలన, మహిళోద్ధరణ కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావ్ గోవింద్‌రావ్ పూలే అని, ఆయన మహారాష్ట్రలోని సతారా అనే జిల్లాలో 1827 ఏప్రిల్ 11న ఓ దళిత కుటుంబంలో జన్మించాడని, ఆయన తండ్రి గోవింద్‌రావు మొదట్లో కూరగాయలు, పూల వ్యాపారం చేసేవాడని, దీంతో వారి ఇంటిపేరు పూలేగా మార్పు చెందిందని తెలిపారు. పూలే తన చిన్నతనంలోనే తల్లిని కోల్పోయాడని, పూలే చదువు పట్ల ఎంతో ఆసక్తి కనబర్చేవాడని దీంతో కొందరు పెద్దల సహకారంతో పూలే ఉన్నత చదువులు చదివారని తెలిపారు. పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాలకు చెందిన ప్రజలకు కూడా సమాన హక్కులు పొందేందుకు సత్యశోధక్ సమాజ్(సొసైటీ ఆఫ్ స్పీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడని, పూలే భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలని అన్నారు. నాటి సమాజంలో బాల్యవివాహాలు సర్వసాధారణంగా జరిగేవని, అవికూడా ముసలి వాళ్లకిచ్చి వివాహాలు జరిపించేవారని, దీంతో మహిళలు చిన్నతనంలోనే వితంతువులుగా మారే దుస్థితిలు ఉండేవని, వీరు మళ్లీ వివాహం చేసుకోవడానికి సమాజం ఏమాత్రం అంగీకరించేది కాదని, వీటిని గమనించి చలించిపోయిన జ్యోతిరావు పూలే వితంతువులకు అండగా నిలిచి వారికి వివాహాలు జరిపించారని, బాలహత్య ప్రతిబంధక్ గృహ ను స్థాపింకి గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారని కొనియాడారు. జ్యోతిరావు పూలే దంపతులు నివసించిన భవనం నేటికి పూణేలో ఉందన్నారు. విద్య లేక వివేకం లేదు.. వివేకం లేక నీతి లేదు... నీతి లేక పురోగతి లేదు.. పురోగతి లేక విత్తం లేదు... వీటన్నిటికీ కారణం విద్య లేకపోవడం అని నమ్మి సత్యశోధక్ సమాజ్ స్థాపించారన్నారు. సమాజంలో ఒక వర్గం వారు స్త్రీలు చదువుకు అనర్హులు అని వాదిస్తున్న తరుణంలో స్త్రీ జనోద్ధరణకు నడుం కట్టి వారి యొక్క జీవితాలు త్యాగం చేసి గొప్ప మార్పు సమాజంలో తీసుకురావటానికి ముఖ్య కారకులు జ్యోతి రావు పూలే, సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ పూలే ఆశయాలను, ఆయన జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మనిషిని మహొన్నతుడిగా తీర్చిది విద్య ఒక్కటే :ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా (ప్రశ్న న్యూస్)** మనిషిని మహొన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.అందరికీ విద్యను అందించేలా కృషిచేసిన మహనీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్త,మహాత్మ జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా సైనిక్ పూరి, మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవాతా వాది పూలే సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూడనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు.కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, వంశీ రాజు మల్లేష్, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు గిరి బాబు, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్ ,కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులను అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతు 150 సంవత్సరాల క్రితమే తను విద్యను నేర్చుకొని, తన భాగస్వామికి విద్యను నేర్పించి సమాజమే తన కుటుంబంగా భావించి బహుజన వర్గాలకు పాఠశాలలను పెట్టించి విద్యను నేర్పించిన గొప్ప యోధుడు మహాత్మ జ్యోతిబా పూలే అని బొల్లెపల్లి స్వామి గౌడ్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జీవితాన్ని పోరాటాన్ని పాఠ్యాంశాలలో చేర్చి, అదేవిధంగా తెలంగాణలో ఉన్న 33 జిల్లాలలో ఏదో ఒక జిల్లాకు మహాత్మ జ్యోతిబా పూలే జిల్లాగా నామకరణం చేయాలని, తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని బొల్లెపల్లి స్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఎస్ఎఫ్ ఓయూ ప్రెసిడెంట్ శ్రీకాంత్, బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు మేడి పవన్,రీసెర్చ్ స్కాలర్స్ పెరుమల్ల ఏడుకొండలు, రంగు సుధాకర్ గౌడ్ ,బద్రి, పుట్ట పవన్, సంతోష్, కిరణ్, గణేష్, జయంత్, మహేష్, రాజశేఖర్, వెంకటేష్, నవీన్,ప్రవీణ్ ,కిషోర్, శివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పూలే బోధనలు ఇప్పటికీ ఆచరణీయం

**- తెలంగాణ భవన్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలు**

**హైదరాబాద్** తెలంగాణ భవన్ లో గురువారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఉత్సవాలు ఘనంగ జరిగాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ సంఘం కోసం సమాజం కోసం పని చేసి శాశ్వతమైనఖ్యాతిని సాధించుకున్న గొప్ప మహా మనిషి జ్యోతిబాపూలే. 197 సంవత్సరాల క్రితం జన్మించిన పూలే గారు ఎంచుకున్న మార్గం ఆయన బోధనలు ఇప్పటికీ కూడా అందరికీ ఆచరణీయం. విద్యతోనే అనే వికాసంవస్తుంది అని బలమైన నమ్మకంతో తన ఇంటి నుంచే మార్పు మొదలుపెట్టి ముందుకు సాగిన గొప్ప వ్యక్తి. తన సతీమణి సావిత్రిబాయికి పాఠాలు చెప్పి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది ఇద్దరు కలిసి దేశం మొత్తానికిఆదర్శంగా నిలిచారని అన్నారు.సమాజంలోని అన్ని వర్గాలు జ్యోతిబాపూలే వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలి. మనము ఏ కులం ఏ మతంలో పుట్టాలి అన్న విషయం మన చేతిలో లేదు? కానీ అవకాశాల కల్పన, ఉపాధి కల్పన అందరికీసమాన హక్కులు ఇవ్వాల్సిన బాధ్యత ఇచ్చే అవకాశం సమాజానికి ప్రభుత్వానికి ఉన్నదని అన్నారు.ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వానికి వివిధ రకాల సలహాలు, సూచనలు ఇస్తూ బాధ్యతను నిర్వహిస్తాం. 75 సంవత్సరాల భారత స్వాతంత్ర చరిత్రలో మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ప్రభుత్వం గతపది సంవత్సరాల మా ప్రభుత్వం అని గర్వంగా చెప్పగలుగుతాం. విద్యతోనే వికాసం? వికాసం తోనే సమానత్వం అన్న పూలే గారి ఆలోచనలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 1000 కి పైగా గురుకుల పాఠశాలలను పెట్టివిద్యను అందించామని అన్నారు. ఒక్కో విద్యార్థి పైన 1,25,000 ఖర్చుతో అంతర్జాతీయ స్థాయి విద్య అందించాం. మహాత్మా జ్యోతిబాపూలే చెప్పిన స్ఫూర్తి తోనే ఈ కార్యక్రమం కొనసాగింది. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్గ్రేడ్ చేశాను? బీసీవిద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు పెట్టాం. మహాత్మ జ్యోతిబాపూలే పేరుతో 20 లక్షల రూపాయల ఓవర్సీస్ ఫెలోషిప్ ను అందించాం? ఈ విషయంలో దళిత గిరిజన బహుజన అగ్రవర్ణ పేదలు అన్నవివక్ష చూడలేదు. టాటాలు, బిర్లాలు ముఖ్యమే కాదు తాతలనాటి కుల వృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక కొత్త రూపుని గౌరవాన్ని అందించాం. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించిమాట్లాడుతున్నప్పుడు? శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్. అగ్గిపెట్టెలో పట్టిన చీర వేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించాం. బడుగుబలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి అనేక కార్యక్రమాలను బడుగు బలహీన వర్గాల కోసం చేపట్టాం. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్నితమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలు ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశాం. గౌడ్ అన్నలకు కూడా అనేక మద్దతు అందించామయని అన్నారు.మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ వర్గాల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. దళిత బంధు, బీసీ బందు పెట్టినప్పుడు సమాజంలో ఇత వర్గాల నుంచి కొంత ఇబ్బంది అవుతుందని హెచ్చరించిన? రాజకీయంగా రిస్క్ తీసుకొనిబడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన దమ్మున్న నాయకుడు కేసీఆర్. కెసిఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టి మహాత్మ పూలే బాటలో నడిచినారు. మేము విద్యా ఉపాధి రాజకీయ రంగాల్లో ఆచరణ ద్వారామహాత్మ పూలే ఆలోచనలను ముందుకు తీసుకుపోయాం. అసెంబ్లీలో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ మాది. ప్రస్తుతం పార్లమెంట్ నియోజకవర్గ స్థానాల్లోనూ ఐదు రిజర్వేషన్ సీట్లు పోతే12 సీట్లలో 50% సీట్లు కేటాయించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ. కేవలం మాటల్లోనే కాకుండా చేతల్లో చూపించిన పార్టీ టిఆర్ఎస్. కేవలం ప్రభుత్వాధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండాప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ మాది. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి? వారి నుంచి ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిసి డిక్లరేషన్వెంటనే అమలు చేయాలి. మహాత్మ పూలే పేరుతో 20 వేల కోట్ల రూపాయల బీసీ సబ్ ప్లాన్ పెడతామన్నారు. మొన్న వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించలేదని అన్నారు. రానున్న బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయలు బీసీలకు కేటాయించాలి.

ఎంబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామన్నారు దాన్ని వెంటనే నిలుపుకోవాలి. బీసీలకు అంతర్జాతీయ స్థాయి గురుకులాలుపెడతామన్నారు? మండలానికి ఒకటి వెంటనే ప్రారంభించాలి. రాబోయే మూడు సంవత్సరాలలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. మానాయకురాలు కవిత గారు అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బీసీల విషయంలో కేవలం మాటలకే పరిమితం కాకుండా మీరు ఇచ్చిన హామీలని ఆచరణ లోకి రావాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తున్నా. ప్రపంచవ్యాప్తంగా రంజాన్ పండుగను జరుపుకుంటున్న ప్రతి ఒక్క ముస్లింసోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలని అన్నారు.

# రోడ్డు ప్రమాంలో ఇద్దరుమృతి

**అచ్యూతాపురం** అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ రోడ్డు , స్టార్ జెన్ హాస్పిటల్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై వెళ్తున్న ముగ్గురు వ్యక్తుల్ని బెంజి లారీ బలంగా గుద్ది ఈడ్చికెళ్లింది. ఘటనా స్థలంలోనే ఇద్దరు పురుషులు మృతి చెందారు.ఒక మహిళ కొన ఊపిరితో వుంది. ఆమెను నర్మాల అమల (40) గా గుర్తించారు. చనిపోయిన ఇద్దరు పురుషుల్లో ఒకరి పేరు గొల్లపల్లి శేఖర్ గా గుర్తించారుర.

# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి వుంది

**రాజమండ్రి** రాజమహేంద్రవరం లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మీడియా తో మాట్లాడారు. ముస్లిం సోదరులు కు రంజాన్ శుభాకాంక్షలు. రంజాన్ పవిత్ర మాసం గా భావిస్తారు .

రంజాన్ మాసం త్యాగానికి ప్రతీక. ముస్లిం రిజర్వేషన్ కు సంబంధించి నేను మాట్లాడని విషయాన్ని మాట్లాడినట్లు గా ప్రత్యర్థులు సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్నారు ఈవిషయం ఎవరూ నమ్మవద్దని మీడియా మాధ్యమం గా విజ్ఞప్తి చేస్తున్నాను. బీజెపి సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ ఒక మంత్రం గా భావిస్తుంది. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు

# చంద్రబాబుకు ఒంటరిగా పోటీచేసే దమ్ము లేదు

**విజయవాడ** మాజీ సీఎం చంద్రబాబుపై ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ఏపీలో టీడీపీకి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉండి ఏం చేశారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేక బీజేపీతో పొత్తు కోసం ప్రయత్నిస్తున్నాడని అయన అన్నారు.

# విద్యుత్ షాక్‌తో చిన్నారులకు గాయాలు

**కర్నూలు** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరులో విషాదం చోటుచేసుకుంది.ఉత్సవాల సందర్భంగా ప్రభలు లాగుతుండగా విద్యుత్ షాక్ తగలడం సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అయితే చిన్నారుల్లో పలువురి పరిస్థితి విషయంగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఓసిపి వల్ల ఇబ్బందులకు గురవుచున్నాం

**కమాన్ పూర్** ఉపరితల గని వలన సమస్యలు ఇబ్బందుల కు గురవుచున్నామని సింగరేణి సీఎండి దృష్టికి రామగిరి ఎంపీపీ, రాజాపూర్ గ్రామ రైతులు, ప్రజలు సి అండ్ ఎం డి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్జీ 3 ఏరియా సింగరేణి ఉపరితలగని ఓసిపి2 వలన రాజాపూర్ గ్రామం ఎదుర్కొంటున్న ఇబ్బందులను సింగరేణి సీఎండి బలరాం దృష్టి కి తీసుకువెళ్ళినట్టు రాజాపూర్ గ్రామ రైతులు ,గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

తమ గ్రామానికి ఉపరితల గని కూతవేటు దూరంలో ఉన్నదని తమ గ్రామం ఉపరితల గని లో నిర్వహించే బ్లాస్టింగుల వలన దుమ్ము,ధూళి ఇళ్ళలోకి చేరి అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నదని గ్రామస్థులు సీఎండీ బలరాం కు తెలియజేసారు.గ్రామం లో ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అలాగే గ్రామం లో గ్రామం నీటి కాలుష్యం, గాలి కాలుష్యం జరగడమే కాకుండా సింగరేణి సంస్థ లో ఉపయోగించే భారీ వాహనాల శబ్దాలతో గ్రామ ప్రజలు నిద్రలేని రాత్రులు గడపాల్సిన దుస్థితి నెలకొన్నదని సీఎండికి విన్నవించుకొన్నారు.గౌరవపరిశ్రమల శాఖమంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి దృష్టి కి గ్రామం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీసుకువెళ్ళగా సీఎండిని కలిసి నేరుగా తమ ఇబ్బందులను చెప్పేందుకు అవకాశం కల్పించారన్నారు.ఇదిలా ఉండగా గ్రామం ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని ఇది చాలదన్నట్లు సింగరేణి సంస్థ మరోమారు 88.20 ఎకరాల భూసేకరణకై నోటిఫికేషన్ జారీచేసిందని దాని వలన గ్రామం భవిష్యత్తు లో పెను ప్రమాదానికి లోనుకానున్నదని భావించి రైతులు గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నారని తెలిపారు.ఒకవేళ భూసేకరణ అనివార్యమైన పక్షంలో తమ భూములతో పాటుగా తమ గ్రామం లోని గృహాలను సైతం పూర్తి స్థాయిలో సేకరించి తమకు పునరావాసం కల్పించాలన్నారు.తమ సమస్యలను నేరుగా విన్న సీఎండీ బలరాం స్పందిస్తూ తాను సింగరేణి జీఎం మరియు ఇతర సింగరేణి ఎస్టేట్ అధికారులతో కలిసి రాజాపూర్ గ్రామం గురించి చర్చిస్తానని తెలిపారు.

# కరువే అజెండా....

**హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో కరవు పరిస్థితులను ప్రధాన పార్టీలు ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నాయి. ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరవు అని ఒకవైపు బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే... కాంగ్రెస్ పార్టీ మాత్రం గత ప్రభుత్వ పాలన విధానాలతో పాటు ప్రకృతి తెచ్చిన కరవు అంటూ ఆరోపణలు తిప్పికొడుతుంది. ఇదిలా ఉంటే ఈ కరవుకు కాంగ్రెస్, బీఆర్ఎస్.....ప్రభుత్వాలు రెండూ కారణమని, కరవును అడ్డుకోవడం మానేసి రెండు పార్టీలు స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఇలా తెలంగాణలో కరవు చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి.సాగు, తాగునీటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని, ప్రాజెక్టుల గేట్లు ఎత్తి రైతుల సమస్యల పరిష్కరించడానికి బదులుగా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ గేట్లు ఎత్తి వలస నేతలపై దృష్టి పెట్టిందని....ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యత లేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అసమర్థత, చేతకాని తనంతోనే రాష్ట్రంలో కరవు వచ్చిందని ప్రకృతి వనరులను కాపాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి ముందుచూపు లేదని ఆరోపిస్తున్నారు. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరవేనంటూ జనంలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఆ పార్టీ అధినేత కేసీఆర్ సైతం ఇటీవలే పలు జిల్లాల్లో పర్యటించి రైతులకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేశారు. రైతు సమస్యలు పరిష్కారం కోసం రైతు దీక్షలపేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే రూ. 25 వేల పరిహారం చెల్లించడంతో పాటు క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వాలని, రైతు రుణమాఫీ రెండు లక్షలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరవు సమస్య పైన విస్తృతంగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ భావిస్తుంది.రైతుల అంశాన్ని, కరవును ప్రస్తావిస్తూ బీజేపీ నేతలు రాష్ట్రవ్యాప్తంగా రైతు సత్యాగ్రహ దీక్షలు నిర్వహిస్తున్నారు. కరవు ఏ కారణంగా వచ్చినా...... ఆర్థికంగా నష్టపోయిన రైతులని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు(అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ.... ఇప్పుడు పాంచ్ న్యా?య్పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. రైతు భరోసా, రుణమాఫీ, వరికి బోనస్, పంటల బీమా, రైతు కమిషన్ వంటి హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు 10 ఏళ్ల రైతులను నట్టేట ముంచిన కేసీఆర్ ఇప్పుడు ఎండిన పంట పొలాలను సందర్శించడం విడ్డూరంగా ఉందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. గతంలో 30 లక్షల ఎకరాల్లో పంట నష్టపోతే ఏనాడు సాయం అందించని కేసీఆర్..... ఇప్పుడు సిగ్గు లేకుండా అధికారం కోల్పోవడంతో రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు అని ఎద్దేవా చేస్తున్నారు.ఇదిలా ఉంటే మరో వైపు రైతులు, ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్యలకు కారణం గత ప్రభుత్వ పాలనే కారణమని అధికార కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. దీని లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగం చేయాలని భావిస్తున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యామ్నాయ చర్యలను ప్రజలకు వివరించనున్నారు. ఇదే పరిస్థితి ఇక పైన కొనసాగితే ఎలా సమాధానం చెప్పుకోవాలనే దానిపై ఇప్పుడు కాంగ్రెస్ నేతల్లో టెన్షన్ మొదలైంది. కరవుకు గత ప్రభుత్వమని విమర్శలు చేస్తూనే......పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందట. దీంతో పాటు ఎలాంటి అంతరాయం లేకుండా సాగునీరు, తాగునీరు అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను సైతం నియమించింది ప్రభుత్వం. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రధాన అంశంగా మారిన కరవు ఎవరికి కలిసి వస్తుందో వేచి చూడాలి.

# రోజుకు 18 వేల కేసుల బీర్ ఔట్

**హైదరాబాద్ :** సాయంత్రం చిల్డ్ బీర్ తో చిల్ అవుదాం... మామా? సినిమాలో ఈ డైలాగ్స్ వింటుంటాం. మద్యం ప్రియులకు సమ్మర్ అంటే గుర్తొచ్చేది చిల్డ్ బీర్ సాయంత్రం కూల్ గా ఓ బీర్, కాస్త స్టఫ్ దగ్గర పెట్టుకుని ఎంజాయ్ చేస్తుంటారు. తెలంగాణలో ఎండలు తీవ్రంగా ఉన్నాయి. గత వారం రోజుల్లో హీట్ వేవ్ పరిస్థితులు ఉన్నాయి. దీంతో మందుబాబులు కూల్ అయ్యేందుకు వైన్ షాపుల వైపు అడుగులు వేశారు.అందినకాడికి బీర్లు తాగేశారు. ఒక్కసారిగా బీర్ల కొనుగోలుపెరగడంతో...స్టాక్ ఖాళీ అయ్యింది. రాష్ట్రంలోని పలు జిల్లా?ల్లో బ్రాండెడ్ బీర్లు దొరకని పరిస్థితి నెలకొంది. రేషన్ ఆధారంగా ప్రధాన బ్రాండ్ల బీర్లను ఒక్కో షాపునకు 20-25 కేస్ లు ఇస్తుండగా...ఇవి సరిపోవడంలేదని మద్యం షాపుల యజమానులు అంటున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజుకు 60 వేల నుంచి 80 వేల కేస్ లకు పైగా బీర్లు అమ్ముడవుతున్నట్లు తెలుస్తోంది. సమ్మర్ లో వీటికి అదనంగా మరో 20 వేల కేస్ లు డిమాండ్ ఉంటుంది. అయితే ప్రస్తుతం డిమాండ్ కు తదిన స్టాక్ లేకపోవడంతో మద్యం డిపోలు 60 వేల నుంచి 80 వేల కేస్ లను మద్యం షాపులకు సరఫరా చేస్తున్నాయి. రాష్ట్రంలో ఎండల తీవ్రత( ఎక్కువగా ఉండడంతో...మందుబాబులు బీర్లు లాగించేస్తు?న్నారు. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి బీర్ల సేల్స్ అమాంతం పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా బీర్లకు డిమాండ్ పెరుగుతోందని మద్యం షాపుల నిర్వాహకులు అంటున్నారు. బీర్ల కంపెనీల నుంచి రోజుకు లక్షన్నర నుంచి 2 లక్షల కేస్‌ల స్టాక్ వస్తుందని ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. వీటిల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువ అమ్మకాలు జరుగుతున్నాయి. గత ఏప్రిల్ లో హైదరాబాద్ పరిధిలో దాదాపుగా 12 లక్షల కేస్‌లకు పైగా బీర్ల సెల్స్(ఃవవతీ జరిగితే....ప్రస్తుతం 15 లక్షల కేస్‌లకు పైగా డిమాండ్ వస్తుందని మద్యం వ్యాపారులు అంటున్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా 28 నుంచి 30 లక్షల కేస్ ల బీర్లు విక్రయాలు జరుగుతాయని గణాంకాలు చెబుతున్నాయి.హైదరాబాద్ తో పాటు మెదక్, నల్గొండ, యాదాద్రి జిల్లాల్లో బీర్ల అమ్మకాలు( భారీగా ఉన్నాయి. మెదక్ రామాయంపేట, నర్సాపూర్‌లోని ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 49 వైన్ షాపులు, ఐదు బార్లు ఉన్నాయి. వీటి ఈ ఏడాది మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. గత డిసెంబర్ నుంచి మార్చి వరకు రూ. 194.68 కోట్ల మద్యం విక్రయాలు జరగగా, ఈసారి రూ. 206.71 కోట్ల విక్రయాలు జరిగాయని తెలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండ తీవ్రతను తట్టుకునేందు మందుబాబులు బీర్లు ఖాళీ చేస్తున్నారు. మార్చి నెలలో రోజుకు 17,852 కేస్ ల చొప్పున 30 రో జుల్లో సమారు 5,35,589 కేస్ ల బీర్లు ఖాళీచేశారు. బీర్ల సేల్స్ పెరిగినా లిక్కర్ సేల్స్ తగ్గాయని నిర్వాకులు అంటున్నారు. యాదాద్రి జిల్లాలో సైతం లిక్కర్ సేల్స్భారీగా పడిపోయాయి. భువనగిరి, ఆలేరు, మోత్కూరు, రామన్నపేట పరిధిలోని మద్యం షాపుల్లో 10,247 కార్టన్ల లిక్కర్ సేల్స్తగ్గాయని తెలుస్తోంది. కానీ బీర్లకు మాత్రం డిమాండ్ పెరిగింది.

# హత్య రాజకీయాలు చేసే పరిస్థితి కాంగ్రెస్‌కు లేదు.

**- కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు.**



**కమాన్ పూర్** హత్యలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని హత్యా రాజకీయాలు చేయాల్సిన అవసరం కాంగ్రెస్కు లేదని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ.. మంథనిలో రౌడీ రాజకీయాలు చేసింది ఎవరో ఓటర్లకు తెలుసని హత్య చేయించింది ఎవరో ప్రజలు గ్రహించారని రాజు అన్నారు. పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో మంథనిలో రౌడీ రాజకీయాలు పెరిగిపోయాయని ఆరోపించారు. మంథని గడ్డను రక్తపాతంగా మార్చిన ఘనత అందరికీ తెలుసు అని అన్నారు. ప్రతి చిన్న విషయాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై రుద్దడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. హత్యలు అంటూ కొత్త రాజాకియాలకు తీరలేపడం సమంజసం కాదని అన్నారు. ఎవరు అక్రమంగా సంపాదించారు ప్రజలు చూశారని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్ జిల్లా కార్యదర్శి భూంపల్లి రాజయ్య జూలపల్లి ఎంపిటిసి శివ శంకరయ్య మండల ప్రధాన కార్యదర్శి భద్రపు శంకర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుక్క రవి గ్రామ శాఖ అధ్యక్షుడు కొంచెం శ్రీనివాస్ ఉస తిరుపతి పిడుగు శంకర్ యాదగిరి రాజయ్య పిడుగురాళ్ల కుమార్ పోషణ రవి రాజు తాటికొండ శేఖర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్‌లో కొత్త ముఖం..



**ఖమ్మం :** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ముగ్గురికి కీలక పదవులను దక్కాయి. రాష్ట్ర రాజకీయాల్లో వారు ఇప్పుడు "కీ"రోల్ పోషిస్తున్నారు. ఒకే జిల్లాకు చెందిన నేతలైనప్పటికీ కేబినెట్ లో ఆ ముగ్గురికి దక్కిన అరుదైన గౌరవం మరెవరికీ దక్కలేదు. అయినా సరే ఆ ముగ్గురూ అధిష్టానం దగ్గర మరింత అత్యాశపడ్డారు. తమ కుటుంబ సభ్యులకు పదవి కావాలని పాకులాడారు. ఈ పరిణామాన్ని నిశితంగా గమనించిన కాంగ్రెస్ అధిష్టానం మెల్లగా ఆ ముగ్గురికీ చురక వేసింది. మీకు ఇక "నో ఛాన్స్" అంటూ సున్నితంగానే చేయిచ్చింది.గత కొంత కాలంగా ఖమ్మం పార్లమెంటు స్థానం అందరి నోళ్లలోనూ హాట్ టాపిక్ గా మారింది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తమ వారి కోసం పాకులాడటమే ఇందుకు ప్రధాన కారణంగా మారింది. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేతలుకుసుమ కుమార్, వి.హనుమంతరావు సైతం ఈ టిక్కెట్ కోసం పోటీ పడుతున్న నేపథ్యంలో ఈ టిక్కెట్ కు మరింత పోటీ పెరిగింది. అయితే కేబినెట్ లో కీలక పదవులు అనుభవిస్తూ మళ్లీ తమ కుటుంబ సభ్యులకు పదవులు కావాలని పోటీ పడిన ముగ్గురు మంత్రుల వ్యవహారం విమర్శలకు దారితీసింది. ఎంతో సున్నితమైన ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం సునిశితంగా పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టమవుతోంది. మంత్రుల కుటుంబ సభ్యులెవరికీ ఖమ్మం ఎంపీ టిక్కెట్ ఇచ్చే ప్రసక్తిలేదని అధిష్టానం ఎట్టకేలకు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ సతీమణికి టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అలాగే రెవెన్యూ మంత్రి పొంగులేటితన సోదరుడు ప్రసాద్ రెడ్డికి టిక్కెట్ ఇప్పించుకునే ప్రయత్నాలు చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం తన కుమారుడు యుగంధర్ కి టిక్కెట్ కావాలని పట్టుపట్టారు. కాగా అధిష్టానం పెద్దలు వీరు మినహా వేరే పేర్లు సూచించాలని కోరినట్లు వినికిడి. దీంతో ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలిసింది. ముగ్గురు మంత్రులతో అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ఆయన ఆంతరంగికులు సైతం చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ ఫలితంగా ఇప్పటి వరకు ఒకరికొకరు తీవ్రంగా పోటీ పడిన ఈ ముగ్గురు అమాత్యులు అనివార్యంగా పోటీ నుంచి తప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు స్పష్టమవుతోంది.తీవ్రమైన పోటీ నెలకొన్న ఖమ్మం పార్లమెంట్ టిక్కెట్ రేసులో ఏకంగా ముగ్గురు మంత్రులు పోటీ నుంచి తప్పుకోవడంతో తిరిగి మిగిలిన ఆశావహుల ఆశలు ఊపిరి పోసుకున్నాయి. ఇక ఎవరికి వారుగా తమ ప్రయత్నాలను యథావిధిగా మొదలుపెట్టారు. జిల్లాకు చెందిన మంత్రులను తమ ప్రయత్నాలను విరమించుకోవాలని చెప్పిన ఏఐసీసీ వారినే ఎంపీ అభ్యర్థిని సూచించాలని కోరడం గమనార్హం. దీంతో మంత్రులు అయోమయంలో పడ్డారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యంతో విజయం సాధించింది. కాగా బీఆర్ఎస్ సిట్టింగ్ అభ్యర్థి నామా నాగేశ్వరరావునే తిరిగి బరిలో నిలపగా, బీజేపీ వినోద్ రావుకు టిక్కెట్ ఇచ్చింది. అయితే ఎవరెన్ని అంచనాలు వేసుకున్నా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈ సీటును అత్యంత సులువుగా గెలుచుకోగలుగుతుందని నిపుణులు అంచనా. ఈ అనుకూల పరిస్థితి క్రమంలో టిక్కెట్ ఎవరికి దక్కుతుందన్న ఆసక్తి ఇప్పుడు మరింతగా పెరిగింది.ఇటీవల హైదరాబాద్ తుక్కుగూడలో జరిగిన జనజాతర సభకు వచ్చిన రాహుల్ గాంధీబస చేసిన హోటల్ కు జిల్లా నేతలను పిలిచి ఖమ్మం టికెట్ విషయంపై క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం. కాగా గత నెల 31వ తేదీన ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో ఖమ్మం సీటు విషయంపై జరిగిన చర్చల్లో ఇద్దరు పేర్లు వచ్చినప్పటికీ వారిని పక్కన పెట్టారని తెలుస్తోంది. దీంతో కొత్త వారి కోసం అన్వేషణ ప్రారంభించారని సమాచారం. అయితే ఇప్పటికే కొందరు ఆశావహులు మళ్లీ తమ ప్రయత్నాలు ప్రారంభించారు. వారిలో వంకాయలపాటి రాజా, జట్టి కుసుమ కుమార్, రఘురాంరెడ్డి ఉన్నారు. కాంగ్రెస్ లో చాలా కాలంగా పని చేస్తూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పాలేరు టికెట్ ఆశించి భంగపడిన రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయబాబు, మహమ్మద్ జావీద్ లాంటి వారు కూడా మంత్రుల కుటుంబ సభ్యులకు ఇవ్వకుంటే తమకు ఇవ్వాలని కోరుతున్నారు. మొత్తానికి ఖమ్మం లోక్ సభకు కాంగ్రెస్సునుంచి ఎవరు అభ్యర్థి అవుతారో అనే విషయం అతి పెద్ద ఫజిల్ గా మారింది.

# బీజేపీ దూకుడు.. ఆపరేషన్‌లో కాంగ్రెస్

**హైదరాబాద్ :** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఎంఐఎం పార్టీ సంగతి పక్కన పెడితే మిగతా మూడు పార్టీల్లో మూడు విభిన్నమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి.కేంద్రంలో హ్యాట్రిక్ విజయం సాధించాలనే ఉత్సాహంలో ఉన్న బీజేపీ శ్రేణులు గ్రేటర్ ప్రచార పర్వంలోనూ దూసుకెళ్తు మిగతా వారి కంటే ముందంజలో ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చేవెళ్ల,సికింద్రబాద్,హైదరాబాద్ మరియు మల్కాజిగిరి లోక్ సభ స్థానాలకు అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించడంతో వారు ఇప్పటికే ప్రచారాలు ప్రారంభించారు.ప్రజలకు అందరి కంటే ముందే దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.జాతీయ స్థాయిలో వెలిగిపోతున్న ప్రధాని మోడీ ప్రభను ప్రజలకు వివరిస్తూ దేశం కోసం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెబుతున్నారు.ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి అమిత్ షా లు ఇప్పటికే ఓ రౌండ్ రాష్ట్రంలో పర్యటించగా......ఈనెల 13 తరువాత మరో దఫా పర్యటించనున్నారు. రాష్ట్రంలో డజన్ సీట్లు గెలుపు లక్ష్యంలో భాగంగా.....గ్రేటర్ పరిధిలోని ఆ నాలుగు సెగ్మెంట్లలో కనీసం మూడు స్థానాల్లో కాషాయ జెండా ఎగరు వేయాలని యోచిస్తోంది.నియోజకవర్గాల వారీగా బీజేపీ ప్రచారం జోరుగా సాగుతోంది. ఒకసారి నోటిఫికేషన్ వెలువడ్డకా.....బీజేపీ దుకూడు మరింత పెంచనుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బూటకపు గ్యారంటీ లంటూ అధికార కాంగ్రెస్ పై బీజేపీ విమర్శలు గుప్పిస్తుంది. ఇక బిఆర్ఎస్ హయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ లను సైతం బీజేపీ అస్త్రంగా మలచుకొని గులాబీ నేతలు పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు.పాదయాత్రల తో ఇంటింటి ప్రచారం ఇప్పటికే ప్రారంభించింది.సాధారణ ప్రచారం కంటే సోషల్ మీడియా పవర్ ఎక్కువైనందున ప్రతి రోజూ తప్పనిసరిగా కొన్ని పోస్టులు ఉండేలా బీజేపీ సోషల్ మీడియా విభాగం చర్యలు తీసుకుంటుంది.హైదరాబాద్ పార్లమెంట్ లో వరుసగా నెగ్గుతూ వస్తున్న మజ్లిస్ పై పోటీకి హిందూ ధర్మ సంరక్షణ,సంఘ నేపథ్యం కంపెల్లి మాధవి లత ను బీజేపీ నిలబెట్టింది. ఇటీవలే " అప్ కి అదాలత్ " ఇంటర్వ్యూ లో ఆమె ఇచ్చిన సమాధానాలు అసాధారణమైనవని,తర్కంతో మాట్లాడడమే కాక దృఢమైన అంశాలు ప్రస్తావించారని స్వయన మోదీ )ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. దీంతో ఆమె ఎవరో తెలుసుకోవాలన్న ఆసక్తి నగర ప్రజల్లో పెరిగింది.వివిధ అంశాల్లో బీజేపీ మిగతా పార్టీల కంటే కాస్త ముందజలో ఉందని చెప్పాలి.పదేళ్ల పాటు ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం,పార్టీ దళపతి కేసిఆర్ కాలు విరగడం,ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అవడం మరియు సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్,నేతల జంపింగ్ తదితర అంశాలు పార్టీని పార్టీ శ్రేణులను,కార్యకర్తలను కోలుకోకుండా చేస్తున్నాయి. ఇవన్నీ కుట్రలు అని,రాజకీయ కక్ష సాధింపు చర్యలు అని కేటీఆర్ తిప్పి కొడుతున్న.....పార్టీ శ్రేణుల్లో మాత్రం నైరాశ్యం తగ్గడం లేదు.పార్టీ అభ్యర్థులను ఎంతో ముందస్తుగా ప్రకటించిన చరిత్ర ఉన్న ఆ పార్టీ ప్రస్తుతం అభ్యర్థుల కరువుతో ఉంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో నేతలు పోటీ చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు.పిలిచి టికెట్ ఇస్తామన్న నేతలు నిరకరిస్తున్నారట...! డబ్బు,ప్రచారం అంతా పార్టీనే చూసుకుంటుందని చెబుతున్నా నేతలు నో అంటే నో అంటున్నారట...! సికింద్రాబాద్ నుంచి పోటీకి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ససేమిరా అనడంతో పద్మారావు ను బరిలో దింపారు గులాబీ బాస్.ఇక చేవెళ్ల సిట్టింగ్ బిఆర్ఎస్ ఎంపిగా ఉన్న రంజిత్ రెడ్డి ఆ పార్టీకి హ్యాండ్ ఇచ్చి హస్తం గూటికి చేరుకున్నారు.దాంతో అక్కడ టీడీపీ వలస నేత కసాని జ్ఞానేశ్వర్ ను బరిలో దింపారు.ఇక మల్కాజిరి నుంచి మొదట మాజీ మంత్రి మల్లారెడ్డి కొడుకు భద్ర రెడ్డి పోటీలో ఉంటారని ప్రచారం జరిగినా.....ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు.దీంతో రాగిడి లక్ష్మా రెడ్డి అక్కడి నుంచి పోటీలో ఉన్నారు.వీటితో పాటు రాష్ట్రంలో అనేక స్థానాల్లో ఇలాంటి పరిస్థితే ఏర్పడింది.ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే...గ్రేటర్ హైదరాబాద్ లో ఏ మాత్రం పట్టులేని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఫలితాల తరువాత గ్రేటర్ పాలిటిక్స్ పైనే పూర్తిగా ఫోకస్ పెట్టింది.

అందులో భాగంగానే ఆపరేషన్ ఆకర్ష్ కు శ్రీకారం చుట్టింది.ఇప్పటికే మేయర్,మాజీ మేయర్,మాజీ మేయర్,మాజీ డిప్యూటీ మేయర్,సిట్టింగ్ ఎంపీ,సిట్టింగ్ ఎమ్మెల్యే సహా పలువురు కీలక నేతలను కాంగ్రెస్ లో చేర్చుకున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న నాలుగు స్థానాల్లో కనీసం మూడు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నారు. ఏమాత్రం పట్టు లేని హైదరాబాద్ పై కూడా రేవంత్ రెడ్డి ఫోకస్ పెట్టారు. ఇక రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించినా మల్కాజిగిరి స్థానాన్ని మరోసారి భారీ మెజారిటీతో కైవసం చేసుకోవాలని భావుస్తున్నరు.ఇక సికింద్రబాద్ నుంచి ఖైరతాబాద్ శాసన సభ్యుడు దానం నాగేందర్ టికెట్ దక్కించుకున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రేటర్ హైదరాబాద్ లో లోక్ సభ ఎన్నికల సమరం రసవత్తరంగా మారింది.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుక



**హుస్నాబాద్** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం లో ప్రజా గ్రంధాలయం వద్ద మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుక నిర్వహిచడం జరిగింది .ఈ కార్యక్రమానికీ సభా అధ్యక్షుడి గా జయంతి కమిటీ అధ్యక్షుడు మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషి గురించి సంఘ సేవా గురించి మాట్లాడటం జరిగింది

.ఈ కార్యక్రమనికి అతిధి గా జడ్పీటీసీ వంగ రవీంధర్ ,ప్రత్యక ఆహ్వానితులు డాక్టర్ సుధాకర్, ప్రొ. వీరన్న నాయక్ కవ్వం లక్ష్మారెడ్డి జేఏసీ చైర్మన్ ఆ.సారయ్య , బిసి సంఘ రాష్ట్ర నాయకులు కోలా జనార్దన్ గౌడ్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాండే సుధాకర్ , డాక్టర్ ఎధులాపురం తిరుపతి మాజీ ఎంపీ కోడూరి సరోజన, ముల్కనూర్ ఎంపీటీసీ బొల్లంపెల్లి రమేష్ , ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడ్గుల కొమ్రయ్య , జయంతి కో-చైర్మన్ బొల్లంపెల్లి రాజు దళితసంఘ నాయకులు రేణుకుంట్ల బిక్షపతి ,ఃఅ నాయకులు వేముల జగదీష్ , జయంతి కమిటీ కో చైర్మన్ కొమ్ముల రవీంధర్ ,సిద్దమల్ల రమేష్ ,జయంతి కమిటీ కో-ఆర్డినేట్ గడిపె అరుణ్ కుమార్, కో-కాన్వినర్ నాగిళ్ల చందర్ ఎం ఆర్ పి ఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు నక్కా సునీల్,జయంతి కమిటి కార్యదర్శి కొమ్ముల నగేష్ ,వివిధ గ్రామాల నుండి వచ్చిన దళిత బహుజనుల నాయకులు ,మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొలుగూరి రాజు, అధారి రవి, మండల సురేందర్, మార్పంటి మహేందర్ రెడ్డి ,చిధురాల స్వరూప చిదురాల సురేష్,అంబేద్కర్ సంఘం నాయకులు మాడ్గుల అజిత్ ప్రజాలు పెద్ద ఎత్తున పాల్గోని జయంతి కార్యక్రమని విజయవత కార్యక్రమంలో పాల్గొన్నారు

# చెప్పుకుంటే పరువు పోయే చెప్పకుంటే ప్రాణం పోయే : మాజీ సర్పంచ్‌లు

**- పెండింగ్ బిల్లులు చెల్లించాలి లేకపోతే ఆత్మహత్యలు చేసుకుంటాం**

**నల్లబెల్లి** మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణం నందు నల్లబెల్లి మండల తాజా మాజీ సర్పంచుల సంఘం సమావేశం ఏర్పాటు చేసుకొని నల్లబెల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాన్న బోయిన రాజారాం మాట్లాడుతూ సర్పంచ్ పదవీకాలం ముగిసి రెండు నెలలు దాటి మూడో నెలకి చేరింది మరో రెండు నెలల్లో సర్పంచ్ ఎలక్షన్స్ రానున్నాయి కానీ తాజా మాజీ సర్పంచులు చేసిన పనులకు మాత్రం బిల్లులు విడుదల కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు గ్రామ పంచాయతీల మెయింటెనెన్స్, సిబ్బంది జీతాలకే సరిపోతుండడంతో, ఏదైనా పనులు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులే అవసరమవుతున్నాయి. గత సర్కారు హయాం నుంచే ఏడాదిగా ఒక్కో గ్రామంలో లక్షలాది రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. గ్రామానికి ఏదైనా చేయాలనే ఆలోచనతో అప్పులు తీసుకొచ్చి పనులు చేశాం.కానీ చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని తాజా మాజీ సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సర్పంచ్ కు రూ. 5 లక్షల నుంచి రూ. 20 లక్షలకుపైగా బిల్లులు రావాల్సి ఉంది. తెచ్చిన అప్పులకు వడ్డీలుపెరుగుతుండటం, బిల్లులు సకాలంలో రాకపోవడంతో తాజా మాజీ సర్పంచ్ లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత ప్రభుత్వం సర్పంచులబాధలుపట్టించుకోలేదని, ఈ ప్రభుత్వమైనా నిధులు విడుదల చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.నిధులు విడుదల చేసి ఆదుకో కపోతే చావులే శరణ్యమని వారి బాధలను వెలిబుచ్చారు గత ప్రభుత్వ హయాంలో పనులు చేయించి ఉపాధి హామీ నిధులతో గ్రామ పంచాయతీల్లో రైతు వేదికలు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులను అధికారులు సర్పంచ్ ల వెంటపడి నిర్మించారు. ఒక్కో రైతు వేదికను రూ. 22 లక్షల అంచనా వ్యయంతో నిర్మించగా.. ఇందులో ఉపాధి హామీ నిధుల నుంచి కొంత ఖర్చు చేయగా, మిగతా నిధిని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు నిధిని విడుదల చేయలేదు ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి నిధులను విడుదల చేసి ఆదుకోవాలని విన్నవించారుఈ కార్యక్రమంలోమాజీ సర్పంచులు నానబోయిన రాజారాం యాదవ్ మామిండ్ల మోహన్ రెడ్డి ఊరటి అమరేందర్ రత్నాకర్ రావు పూల్ సింగ్ తిరుపతి చీకటి ప్రకాష్ నునావత్ వెంకన్న తదితర గ్రామ సర్పంచులు పాల్గొన్నారు

# లక్షల్లో నగదు స్వాధీనం

**అదోని** ఆదోని రైల్వేస్టేషన్ సమీపంలో 37లక్షల రూపాయలు నగదు స్వాధీననీ చేసుకున్నట్లు తెలిపిన డీఎస్పీ శివనారాయణ స్వామి తెలిపారు..స్థానిక ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ 2 టీం నాగేంద్ర వారి బృందం,టూ టౌన్ సిఐ గోపీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో మల్లికార్జున అనే వ్యక్తి సరైన పత్రాలు లేకుండా బ్యాగులో 37 లక్షల రూపాయల నగదును తీసుకోని వెళ్తుండగా అనుమానంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. తనిఖీలో దొరికిన నగదును ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు అందచేస్తామని తెలిపారు.

## వర్ధమాన సూపర్ పవర్‌గా భారత్

సైనికపరంగా దేశం ఎదుగుతున్న తీరు భారత్‌ను ఓ వర్ధమాన సూపర్ పవర్‌గా నిలబెడుతోందని మోదీ పేర్కొన్నారు. దేశంలోని సార్వత్రిక ఎన్నికలు, క్వాడ్, అయోధ్య రామ మందిరం తదితర అంశాల గురించి కూడా ఈ ఇంటర్వ్యూలో మోదీ ప్రస్తావించారు. చైనాతో సంబంధాలు భారత్‌కు చాలా ముఖ్యమని ప్రధాని ఉద్ఘాటించారు.'సరిహద్దుల్లో దీర్ఘకాలంగా నెలకొన్న విబేధాలు వేగంగా పరిష్కారం కావాలి అదే జరిగితే మా ద్వైపాక్షిక సంబంధాల్లో నెలకొన్న అనిశ్చితి తొలగిపోతుంది.. సానుకూల చర్చల ద్వారా సరిహద్దుల్లో పొరుగుదేశాలు శాంతిని నెలకొల్పుతాయి' అని ప్రధాని అన్నారు. హిందూ మహాసముద్రంలోని దేశాలతో ఏర్పడిన క్వాడ్ కూటమి (అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్) ఏ ఒక్కరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమకు వ్యతిరేకంగా క్యాడ్ కూటమి ఏర్పడిందంటూ గతంలో చైనా చేసిన ఆరోపణల నేపథ్యంలో మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయోధ్యలోని రామ మందిర ప్రారంభం గురించి ఆయన మాట్లాడుతూ తన జన్మభూమి అయిన అయోధ్యకు రాముడు తిరిగి రావడం దేశ ఐక్యతకు సంబంధించిన ఒక చారిత్రక ఘట్టమని మోదీ అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు, ఇచ్చిన హామీలన్నీ తమ ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు. 'ఎంతటి ఆదరణ ఉన్న ప్రభుత్వమైనా రెండోసారి పదవీకాలం ముగిసేలోపు మద్దతు కోల్పోతుంది ప్రపంచవ్యాప్తంగా గత కొన్నేళ్లుగా ఇదే జరుగుతోంది.. భారత్ మాత్రం ఇందుకు మినహాయింపు. మా ప్రభుత్వానికి మద్దతు పెరుగుతోంది' అని మోదీ ధీమాగా చెప్పారు. పుల్వామా ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య క్షీణించిన సంబంధాల గురించి కూడా మోదీ మాట్లాడారు. 'నేను పాకిస్థాన్ కొత్త ప్రధానికి శుభాకాంక్షలు చెప్పాను తమ ప్రాంతంలో ఎల్లప్పుడు శాంతి, సుస్థిరత, సౌభాతృత్వం, భద్రతను ఉగ్రవాదరహిత, ప్రశాంతమైన పరిస్థితిని భారత్ ఎల్లప్పుడూ కోరుకుంటుంది' అని ప్రధాని పేర్కొన్నారు. అయితే, పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్‌పై మాత్రం మోదీ స్పందించడానికి నిరాకరించారు.

## 140 కోట్ల ప్రజల మద్దతుతో గెలిచేది మోదీనే

ఉన్నారన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఆయన జీప్ యాత్ర చేపట్టారు. ఈ లోక్ సభ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. తమ విలువైన ఓటు హక్కును కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు వేసి వృథా చేసుకోవద్దని హితవు పలికారు కిషన్ రెడ్డి. ప్రధాని నరేంద్ర మోడీని ఆశీర్వదించాలన్నారు. ఆయనను ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిని చేయాలన్నారు. దేశంలోని 140 కోట్ల ప్రజల మద్దతుతో గెలిచేది ప్రధాని నరేంద్ర మోడీనేనని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలో తీవ్రవాదాన్ని పూర్తిగా అణచివేయడంలో మోడీ కృషి ఎనలేనిదని అన్నారు. ప్రపంచంలో భారతదేశం అత్యున్నత స్థాయికి ఎదిగిందన్నారు కిషన్ రెడ్డి. ఢిల్లీలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కరోనా సమయంలో భారతదేశం అతలాకుతలం అవుతుందని ప్రగల్భాలు పలికిన ప్రపంచ దేశాలు మాటలకు... వ్యాక్సిన్ ద్వారా ధీటైన సమాధానం చెప్పారని గుర్తు చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు, కుటుంబ పాలన, కర్ఫ్యూ, కరెంటు కోత, నీటి కొరత రావడం సత్యమని కిషన్ రెడ్డి విమర్శించారు. సుస్థిరమైన పాలనను అందిస్తున్న మోడీనే యావత్దేశ ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ప్రకటించిన హామీల అమలు ఎటు పోయిందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజలను గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ నేతలు మోసం చేశారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలనే అమలు చేయలేదని, దేశవ్యాప్తంగా అమలు కోసం మరిన్ని హామీలు తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. వంద రోజులు పూర్తయినా, ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

## గల్లంతయిన బీఆర్‌ఎస్ ఓటు బ్యాంక్

లక్షలున్న పద్మశాలీల్లో కూడా తమనుపై కేసీయార్ చిన్నచూపు చూశారని దూరమయ్యారు. ముదిరాజ్ నేత అయిన ఈటల రాజేందర్ ను కేసీయార్ కావాలనే అవమానించారనే అభిప్రాయం వాళ్లలో ఉంది.

### తెలంగాణలో బీసీ వర్గాలు కీలకం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం బీసీల మద్దతే. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలంగా మల్చుకుంది. పై సామాజికవర్గాలు బలమైన మద్దతుదారుగా ఉండటం వల్లే 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. రాష్ట్రవిభజన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో పై సామాజికవర్గాలు బీఆర్‌ఎస్ కు మద్దతుగా ఉండటంతో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. 2023 ఎన్నికల్లో కేసీయార్ స్వయంకృతం వల్ల మెజారిటి సామాజికవర్గాలు దూరమవ్వటంతో ఫలితం రివర్స్ అయింది.

### బీసీలను ఓటు బ్యాంక్‌గా మార్చుకునేందుకు కేసీఆర్ ఆలస్యంగా ప్రయత్నాలు

ఇప్పుడు కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్‌ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకనే 17 పార్లమెంటు సీట్లలో ఆరుసీట్లను బీసీలకే కేటాయించారు. జహీరాబాద్, నిజామాబాద్ నియోజకవర్గాలను మున్నూరుకాపులకు కేటాయించారు. చేవెళ్ళ సీటులో ముదిరాజ్ ను పోటీచేయిస్తున్నారు. సికింద్రాబాద్ టికెట్ ను గౌడ్ కు ఇచ్చారు. భువనగిరిలో గొల్ల కురుమ, హైదరాబాద్ సీటును యాదవ సామాజికవర్గానికి కేటాయించారు. అలాగే బీసీ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని అనుకుంటున్నారు. ముదిరాజ్ సామాజికవర్గంలోని పెద్దలతో భేటీ అవబోతున్నారు. అలాగే మున్నూరుకాపులు, యాదవులతోనూ సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే దూరమైన వర్గాలను దగ్గర చేసుకోవడం అంత తేలిక కాదు. సక్సెస్ అయితే మాత్రం బీఆర్‌ఎస్ ఉనికిపై వస్తున్న సందేహాలన్నీ పటాపంచలు అయిపోతాయి.

## మేనిఫెస్టోలపై ఎడతెగని కసరత్తు

ఉన్నాయన్నట్లుగా సాగదీసుకుంటున్నారు. 2019 ఎన్నికల సమయంలోనూ టీడీపీ, వైసీపీ ఎన్నికలకు ఐదు రోజులు ముందు ఒకే రోజు మేనిఫెస్టోను ప్రకటించాయి. ఏప్రిల్ 6వ తేదీ ఉగాది రోజు ఆయా పార్టీల అధినేతలు చంద్రబాబు, జగన్ విడుదల చేశారు. అప్పటి వరకు రూ.2 వేలుగా ఉన్న సామాజిక పింఛన్‌ను రూ.3 వేలకు పెంచుతామని హామీ ఇచ్చాయి. వీటితో పాటు ప్రతి యేటా ఉద్యోగాల భర్తీ, రైతులకు వడ్డీ లేని రుణాలు, వ్యవసాయానికి పగటి పూట ఉచిత విద్యుత్, ధరల స్థిరీకరణ నిధి వంటి హామీలను రెండు పార్టీలూ ఇచ్చాయి. ఆ ఎన్నికల్లో వైసీపీకి ఘన విజయం లభించింది. అప్పటిదాకా టీడీపీ అధికారంలో ఉండంతో... ఆ పార్టీ ఇచ్చిన హామీలపై పెద్దగా చర్చ జరగలేదు.

### మినీ మేనిఫెస్టోతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తున్న టీడీపీ

ప్రస్తుతం మేనిఫెస్టో అంశంపై ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ ముందుందని చెప్పుకోవచ్చు. 'భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతో సూపర్ సిక్స్ పథకాలతో తొలిదశ మేనిఫెస్టోను ఆ పార్టీ విడుదల చేసింది. రాజమండ్రిలో నిర్వహించిన ఆ పార్టీ మహానాడులో సూపర్ సిక్స్ ను చంద్రబాబు ప్రకటించారు. 'తల్లికి వందనం' ప్రస్తుతం అమలు చేస్తున్న అమ్మ ఒడి పథకానికి, స్రీనిధి పథకం వైఎస్‌ఆర్ చేయూతకు కాపీ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతకుముందు పూర్తిస్థాయి మేనిఫెస్టోను దసరాకు విడుదల చేస్తామని చంద్రబాబు వెల్లడించినప్పటికీ ఆ సమయానికి 'స్కిల్' కేసులో ఆయన అరెస్టయ్యారు. తర్వాత జనసేనతో కలిసి సంక్రాంతి నాటికి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తాయని ప్రకటించినా విడుదల చేయలేదు. మరలా ఈ రెండు పార్టీలతో బిజెపి జతకలిసింది. మార్చి 17న చిలకలూరిపేటలో జరిగిన టిడిపి %--% జనసేన %--% బీజేపీ కూటమి సభకు ముఖ్యఅతిథిగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ హాజరయ్యారు. అయితే మేనిఫెస్టో ప్రస్తావన తీసుకు రాలేదు.

### రుణమాఫీ పేరుతో వైసీపీ లీకులు - మేనిఫెస్టో ప్రకటన ఆలస్యం

చివరి సిద్ధం సభలో జగన్ మేనిఫెస్టో ప్రకటిస్తారని ఆ పార్టీ నేతలు చెప్పారు. ప్రకటించలేదు. తర్వాత ఉగాదికి ప్రకటిస్తారన్నారు. కానీ మేనిఫెస్టో ఊసు లేదు. అయితే రుణమాఫీ హామీ ఉంటుందన్న లీకులు మాత్రం వచ్చాయి. పాత మేనిఫెస్టోలో వరత్నాలు ఉన్నాయో వాటితో పాటు కొత్త పథకాలను మేనిఫెస్టోలో చేర్చాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చాలా కీలకమైన రైతులు, మహిళలు వీరికి ఉపయోగపడే విధంగా కొత్త స్కీమ్ లను మ్యానిఫెస్టోలో చేర్చాలని సీఎం జగన్ యోచిస్తున్నారని వైసీపీ వర్గాలు లీకులు ఇచ్చాయి. 2019 ఎన్నికల నాటికి ఇచ్చిన హామీల్లో దాదాపు 95శాతం అమలు చేశామని ఆ పార్టీ చెబుతోంది. కనీసం పదిశాతం కూడా అమలు చేయలేదని విపక్షాలంటున్నాయి. సాధారణంగా అధికార పార్టీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం చాలా కష్టం.

### ఇప్పుడు రిలీజ్ చేసినా ప్రజల్లోకి చర్చ జరగడం కష్టమే

2019 ఎన్నికలకు సుమారు ఏడాదిన్నర ముందే నవరత్నాలు పేరుతో వైసిపి కొన్ని హామీలను ప్రకటించింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆ పార్టీ మేనిఫెస్టో విడుదలలో వెనుకబడింది. ఇప్పుడు సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ ఆకర్షణీయ పథకాలతో ప్రచారంలో ముందుంది. పూర్తి స్థాయి మేనిఫెస్టోలు రిలీజ్ చేసినా వాటిలోని అంశాలపై పెద్దగా ప్రజల్లో చర్చ జరగకపోవచ్చు. ఇప్పటికే ప్రచారంలో ఉన్న సూపర్ సిక్స్ హామీలే ఓటర్లను ఎక్కువగా ప్రభావితం చేసే అవకాశం ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

## దుమ్మురేపిన బిర్యానీ ఆర్డర్లు

కొనసాగుతోంది. చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీలకు ఉండే డిమాండ్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక రంజాన్ మాసం వంటి సమయాల్లో ఆ బిర్యానీలకు ఉండే డిమాండ్ అమాంతం పెరిగిపోతుంటుంది. ప్రతి సంవత్సరం ఇదే జరుగుతుంది. ఈసారి కూడా బిర్యానీలను జనం ఎంతగా ఇష్టపడ్డారో తెలిపే డేటాను ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ విడుదల చేసింది. మామూలు రోజులతో పోల్చితే రంజాన్ మాసంలో బిర్యానీల ఆర్డర్ లు దాదాపు 15 శాతం పెరిగినట్లుగా స్విగ్గీ సంస్థ ప్రకటించింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 8 వరకూ దేశ వ్యాప్తంగా వచ్చిన బిర్యానీ ఆర్డర్ ల డేటాను స్విగ్గీ తాజాగా ప్రకటించింది. మరోవైపు, రంజాన్ మాసంలో సాంప్రదాయ వంటకాలైన హలీమ్, సమోసా లాంటి ఆర్డర్లు కూడా భారీగానే ఉన్నాయని ఆ డేటా వెల్లడించింది. దేశ వ్యాప్తంగా బిర్యానీ ఆర్డర్లలో హైదరాబాద్ టాప్ ప్లేస్ లో ఉండగా 5.3 లక్షల ప్లేట్ల హలీమ్ ఆర్డర్లు ఇక్కడి నుంచి వచ్చాయని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది.స్విగ్గీ ప్రకటించిన వివరాల ప్రకారం రంజాన్ నెలలో సాయంత్రం 5.30 నుంచి 7 గంటల మధ్య ఇఫ్తార్ ఆర్డర్లు 34 శాతం పెరిగాయి. దేశ వ్యాప్తంగా రంజాన్ నెలలో సాంప్రదాయ వంటకాల ఆర్డర్లు చెప్పుకోదగ్గరీతిలో పెరిగాయి. ఫిర్ని వంటకం ఆర్డర్లు ఏకంగా 80.97 శాతం పెరిగాయి. మాల్పువా ఆర్డర్లు 79.09 శాతం, ఫాలూదా 57.93 శాతం, ఖర్జూరాలు 48.40 శాతం పెరిగాయి. రంజాన్ పండుగ ఈ నెల రోజుల్లో దేశవ్యాప్తంగా ఏకంగా 60 లక్షల ప్లేట్ల బిర్యానీ ఆర్డర్లను తాము డెలివరీ చేసినట్లు స్విగ్గీ తెలిపింది. మిగతా నెలలతో పోలిస్తే రంజాన్ నెలలో బిర్యానీ ఆర్డర్లు 15 శాతం పెరిగాయని పేర్కొంది. ఇఫ్తార్ సమయంలో చేసుకొనే ఆర్డర్‌లలో చికెన్ బిర్యానీ, మటన్ హలీమ్, సమోసా, ఫలుదా, ఖీర్‌లు టాప్ ప్లేస్‌లో ఉన్నట్లు చెప్పింది. హలీమ్ ఆర్డర్లలో ఏకంగా 1454.88 శాతం పెరుగుదల నమోదైందని స్విగ్గీ వెల్లడించింది.

## మేమిద్దరం కలిసొచ్చామంటే సూపర్ డూపర్ హిట్

తపన ఉన్న వ్యక్తి, పవర్ స్టార్, నిజమైన నాయకుడు, మీరు నచ్చిన నాయకుడు, మీరు మెచ్చిన నాయకుడు ఇద్దరం కలిసి వచ్చామంటే ఇక చూడండి సూపర్ డూపర్ హిట్ ఎవరైనా మాకు అడ్డంగా నిలబడగలరా? అడ్డం రావాలనుకుంటే సైకిల్ తో తొక్కుకుంటూ పోతాం పగులగొట్టాలనుకుంటే గ్లాసు పదునెక్కుతుంది పదునెక్కిన గ్లాసు ఏం చేస్తుందో నాకు కూడా తెలియదు మరోవైపు కమలంతో ప్రధాని నరేంద్ర మోదీ కూడా మనతో కలిసి వస్తున్నారు అంటూ చంద్రబాబు వివరించారు.ఎంతో అందమైన కోనసీమకు మాఫియా నేతలు వచ్చారని, మరో పులివెందుల చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడికొస్తే ఇద్దరు వ్యక్తులు గుర్తుకు వస్తారు. స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన జీఎంసీ బాలయోగి, ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు పార్టీలో చేరి చనిపోయేవరకు జెండా మోసిన మెట్ల సత్యనారాయణ. ఈ ఐదేళ్లలో రాష్ట్రానికి తీరని నష్టం జరిగింది. ఒక అహంకారి అవినీతితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. దాంతో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయాం. ఇప్పుడు రాష్ట్రాన్ని కాపాడుకోకపోతే, ఎప్పటికీ బాగు చేసుకోలేం. 2014లో పవన్ కల్యాణ్ ఎన్నికల్లో పోటీ చేయకుండా మమ్మల్ని ఆశీర్వదించాడు, సహకరించాడు. ఆ ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జిల్లాలో క్లీన్ స్వీప్ చేశాం. ఇప్పుడు యువతలోనూ, ఆడబిడ్డల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. మళ్లీ మంచి రోజులు వస్తాయని మాకు మంగళ హారతులు ఇచ్చారు. మీ ఆశలు నెరవేర్చే బాధ్యత మాది.గతంలో మేం కూటమిలో ఉన్నప్పుడు విభజన చట్టంలో ఉన్న అన్నీ తీసుకొచ్చాం. 11 విద్యాసంస్థలు తీసుకువచ్చాం ఎయిమ్స్ తీసుకువచ్చాం. కేంద్రం అనుమతితో, నిధులతో పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశాం. పోలవరం పూర్తయి ఉంటే ఈ గోదావరి జిల్లాల్లో మూడు పంటలకు నీళ్లు వచ్చేవి. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వ్యక్తి ఈ జగన్ మోహన్ రెడ్డి. నాడు వ్యవసాయంలో, ఆక్వాలో, పెట్టుబడుల్లో, ఉద్యోగ కల్పనలో, ఏపీ ఆరోగ్య సూచికలో, విద్యా ప్రమాణాల్లో, రోడ్ల నిర్వహణలో, పథకాల వినియోగంలో, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి అగ్రస్థానంలో ఉన్నాం. ఇవాళ ఏ ఒక్కరైనా ఆనందంగా ఉన్నారా? తిండిలేక అప్పుల పాలై రైతులు అవస్థలు పడుతున్నారు, యువతకు ఉద్యోగాలు లేవు, యువతకు జాబ్ రావాలంటే కూటమి రావాలి. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చెప్పిన ఓ అంశాన్ని ప్రస్తావిస్తాను. "నా చిన్నప్పుడు మా అన్నయ్య చిరంజీవి నాకు నటనలో నైపుణ్యం నేర్పించాడు, సినిమా డైలాగులు ఎలా చెప్పాలో నేర్పించాడు దాంతో నేను నటుడిగా ఎదిగి, ఇవాళ రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజల ముందుకు వచ్చాను" అని పవన్ చెప్పాడు.ఆనాడు చిరంజీవి గారు తీసుకున్న నిర్ణయంతో ఇవాళ కుటుంబం మొత్తం సినిమా యాక్టర్లు అయ్యారంటే సరైన సమయంలో స్కిల్ ఇవ్వడం వల్లే. అందుకే మేం యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తాం మీకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. మీ ఇంట్లో కూర్చుని ప్రపంచ కంపెనీల్లో పనిచేసే అవకాశం కల్పిస్తాం. హైదరాబాదులో ఉన్నట్టు ఒక హైటెక్ టవర్ కూడా ఇక్కడ కోనసీమలో నిర్మిస్తాం. పవన్ కల్యాణ్ చెప్పినట్టు ఒక ట్రైన్ కొబ్బరిచెట్ల మధ్యలో పోతుంటే పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుంది. ఖబడ్దార్ చెబుతున్నా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. మాకు ఏ నిబంధనలు వర్తిస్తాయో, జగన్ కు కూడా అవే నిబంధనలు వర్తిస్తాయి. జగన్ ఏం చేయాలన్నా ఎన్నికల కమిషన్ నిఘా ఉంటుంది. ఇప్పుడాయన కూడా మా మాదిరే హామీలు ఇచ్చి, ఎన్నికలు అయ్యాకే పనులు చేయాల్సి ఉంటుంది ఇప్పుడేం చేయడానికి లేదు. చిల్లర పనులు చేసే వాళ్లు చరిత్రలో కొట్టుకుపోతారు.ఎవరికీ అంత అహంకారం పనికిరాదు. చిరంజీవికి, జగన్ కు పోలిక ఉందా? చిరంజీవి చిత్రసీమలో రారాజుగా వెలిగినటువంటి వ్యక్తి. ఆయన కళామతల్లికి చేసిన సేవలకు గుర్తింపుగా పద్మవిభూషణ్ ఇచ్చారు. అలాగే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి చిత్రాలతో రాజమౌళి దిగ్గజ దర్శకుడిగా ఎదిగారు. ఆయనకు కూడా పద్మ అవార్డు ఇచ్చారు. అలాంటి మహామహులను, హీరోలను పిలిపించి తన ఇంటి వద్ద అవమానించిన విషయాన్ని అందరూ గ్రహించాలి. నేను 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. ఏ నటుడ్ని కూడా అవమానించలేదు. నటులను గౌరవించే సంస్కారం మాది. పవన్ కల్యాణ్ సినిమాలు రిలీజైతే టికెట్లకు రేట్లు కూడా ఇవ్వని దుర్మార్గుడు ఈ జగన్ మోహన్ రెడ్డి. మనమందరం ఆయనకు బానిసలం అనుకుంటున్నాడు మనం ఆయనకు ఊడిగం చేస్తే అప్పుడు టికెట్లకు రేట్లిస్తాడు ఈయన అబ్బ సొత్తు అనుకుంటున్నాడు. సంస్కారం ఉండాలి కానీ కుసంస్కారం ఉండకూడదు. అందుకే సుమతీ శతకంలో అంటారు శునకాన్ని తీసుకెళ్లి సింహాసనంపై కూర్చోబెడితే దాని బుద్ధి మారదు ఈ రాష్ట్రంలో అదే జరిగింది" అంటూ చంద్రబాబు వివరించారు.

## కవితను అరెస్ట్ చేసిన సీబీఐ

ఈ నేపథ్యంలోనే కవితను సీబీఐ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు అనుమతి ఇవ్వాలని ఇటీవలే కోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. కాగా విచారణకు అనుమతించటంతో తీహార్‌లో జైలులోనే కవితను సీబీఐ అధికారులు విచారించించారు. లిక్కర్ స్కాంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి కవిత కుట్ర చేశారని సీబీఐ ఆరోపిస్తుంది. బుచ్చిబాబు ఫోన్ నుంచి రికవరీ చేసిన వాట్సాప్ చాట్‌పై సీబీఐ దృష్టి సారించింది. ఆమ్ ఆద్మీ పార్టీకి వంద కోట్ల ముడుపుల చెల్లింపు తర్వాత కొనుగోలు చేసిన భూముల డాక్యుమెంట్‌లపై దర్యాప్తు చేస్తోంది. సౌత్ గ్రూపు సంస్థకు ఆప్‌కు మధ్య జరిగిన లావాదేవీల వ్యవహారంలో కవిత కీలకంగా వ్యవహరించి 100 కోట్ల ముడుపులు చెల్లించడంలో కీలకపాత్ర పోషించిందంటూ సీబీఐ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తోంది.

ఈ నేపథ్యంలోనే కవితను అరెస్ట్ చేసినట్టు సీబీఐ గురువారం పేర్కొంది. కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ తరలించారు. నేడు రౌస్ ఎవెన్యూ కోర్టు ముందు ప్రవేశపెట్టి సీబీఐ అధికారులు తమ కస్టడీకి తీసుకోనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈనెల 16వ తేదీన విచారణ జరగనుంది. ఈ క్రమంలో కవితను సీబీఐ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మార్చి 15న కవితను ఈడీ అధికారులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేయగా ఆ తర్వాత కవితను రౌస్ ఎవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీకి అనుమతించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే పలుమార్లు సీబీఐ అధికారులు కవితకు నోటీసులివ్వగా విచారణకు హాజరుకాలేదు. కాగా ఇప్పుడు డైరెక్టుగా అరెస్ట్ చేయటం సంచలనంగా మారింది. ఈ కేసులో ఎలాంటి పరిణామాలు జరగనున్నాయన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## మోసానికే బ్రాండ్ అంబాసిడర్ జగన్

జగన్ రెడ్డి ఘరానా మోసానికి తెర లేపారని దుయ్యబట్టారు. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 23 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని గద్దెనెక్కిన వీరు ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, జంబో డీఎస్సీ, ఏపీపీఎస్సీ నుంచి వరుస నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను నమ్మించి నిండా ముంచారని దుయ్యబట్టారు. మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ అవసరాల కోసం వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి 2 లక్షల ఉద్యోగాలను ఇచ్చామని చెప్పుకోవడం తప్ప గౌరవంగా చెప్పుకునే ఒక్క ఉద్యోగాన్నైనా భర్తీ చేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికే వివిధ శాఖల పరిధిలో 2.25 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇది జగన్ మార్క్ పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.

## తెలంగాణలో వాలంటీర్ తరహా వ్యవస్థ

చబోతున్నట్లుగా తెలుస్తోంది.

### టీడీపీలో జన్మభూమి కమిటీలు, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ల మాదిరి ఇందిరమ్మ కమిటీలు

ఏపీలో టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ల మాదిరి తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు పని చేస్తాయి. ఈ కమిటీలను కాంగ్రెస్ కేడర్ తో ఏర్పాటు చేయనున్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా నియమించే వారు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలను ప్రచారం చేయడమే కాకుండా లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లు, ఇతర సంక్షేమ ప్రయోజనాలను పంపిణీ చేయడం వంటి బాధ్యతలు అప్పగించనున్నారు. గతంలో జన్మభూమి కమిటిలు లేదా ఇతర వారికి ఎలాంటి గౌరవ వేతనాలు ఇవ్వరు.

### నెలకు రూ. ఆరు వేల వేతనం ఇచ్చే యోచన

ఇందిరమ్మ కమిటీల గురించి గతంలో రేవంత్ రెడ్డి చెప్పినా ఆ సభ్యులకు వేతనాల గురించి మాత్రం మొదటి సారి మాట్లాడారు. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ సన్నద్ధతపై చర్చించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు తన ప్రణాళికలను వెల్లడించారు. ప్రతిభావంతులైన పార్టీ కార్యకర్తలను గుర్తించి, వారికి ఇందిరమ్మకమిటీల్లో సభ్యగా ఉద్యోగాన్ని అప్పగించడం ద్వారా, ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను అట్టడుగు స్థాయికి సులభంగా చేరవేయవచ్చునని రేవంత్ భావిస్తున్నారు.

### ఎన్నికల తర్వాత నియామకాలు చేసే అవకాశం

సామాజిక భద్రతా పింఛన్లు , ప్రజలకు వచ్చే ఇతర ప్రయోజనాలను పంపిణీ చేయడానికి కూడా ముసాయిదా రూపొందించేందుకు ప్రభుత్వ వర్గాలు సిద్ధమవుతున్నాయి. పార్ట కార్యకర్తలతో ఇలాంటి వ్యవస్థలు క్షేత్ర స్థాయిలో ఉండటం వల్ల రాజకీయంగా ఎంతో లాభం ఉంటుందని పార్టీలు భావిస్తున్నాయి. అందుకే ప్రజాధనాన్ని క్యాడర్ కు జీతాలు ఇచ్చి వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంటున్నారన్న విమర్శలను ఎదుర్కొంటున్నారు.

## పూలే ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు

నాణ్యమైన విద్య అందించామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్‌ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేడ్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టాటాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కులవృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామని కేటీఆర్ గుర్తు చేశారు. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు. రాబోయే మూడేండ్లలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పారదర్శకంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ

**- హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్** ముస్లిం సోదరులకు హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు ముగిశాయని అన్నారు. తెలంగాణా ఫోన్ ట్యాపింగ్ కేసు పై మొదటిసారి స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పారదర్శకంగా విచారణ కొనసాగుతుంది. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు వెల్లడిస్తాము. పొలిటికల్ లీడర్లు నోటీసులు పై త్వరలో వెల్లడిస్తామని అన్నారు.

## యాదాద్రిలో వరుస దొంగతనాలు

**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లాలో వరస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు..డిచిన ప్రతి రోజుల్లోనే 8 దొంగతనాలు జరిగాయి. మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో భవనం పై నిద్రిస్తున్న మహిళ మెడలో నుండి మూడున్నర తులాల పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు. సంఘటన స్థలానికి చేరుకున్న డిసిపి రాజేష్ చంద్ర. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు.. గడిచిన 10 రోజుల్లో 8 దొంగతనాలు జరిగాయి ఆలేరు బోనగిరి మోటకొండూరు బీబీనగర్ ప్రాంతాల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి.. భువనగిరి మండలం చీమల కొండూరు నాగిరెడ్డిపల్లి బోనగిరి టౌన్ లో దొంగతనాలు జరిగాయి.. ఆలేరు పట్టణంలో మరియు మూటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో దొంగతనాలు జరిగాయి.. ఆరు బయట నిద్రిస్తున్న మహిళలే టార్గెట్గా చేస్తూ రోజు కొత్త రకాలు దొంగతనాలు చేస్తున్నారు దొంగతనం చేసి వెళ్లే వరకు కూడా అక్కడ నిద్రిస్తున్న వారికి కూడా కనీసం స్పృహ లో లేకుండా ముందస్తుగా వారు ప్రయత్నాలు చేస్తున్నారు.. లీసులు పదేపదే గ్రామాల్లో డప్పు చాటింపులు చేసిన ఆరుబయట నిద్రించడంతో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని అంటున్నారు పోలీసులు స్థానికుల మద్దతు కూడా పోలీసులకు కావాలని దొంగతనాలను అరికట్టాలంటే గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు..

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**సూర్యాపేట** సూర్యాపేట మండలం రాయింగూడెం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ఎర్టీగా కారు , స్కూటీని తప్పించబోయి చెట్టుని ఢీ కొట్టింది.ఘటనలో ఎర్టీగా వాహనం లో వున్న ఇద్దరు స్పాట్లో మృతి చెదారు. నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. .

## పట్టపగలే దొంగల భీబత్సం

**రంగారెడ్డి** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఉదయం 10 గంటల సమయంలో ఎర్రబోడ కాలనీలోని ఓ ఇంట్లోకి చోరబడి అందిన కాడికి దోచుకున్నారు. ముఖానికి మాస్క్ ధరించి దర్జాగా ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న వస్తువులను చిందర వందరగా పడేసి అల్మారా లో ఉన్న బంగారం, వెండి ఆభరణాల తో పాటు నగదు అపహరించారు. వాష్ రూమ్ కు వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల చేసి బయటకు పరుగులు తీసారు. గట్టిగా కేకలు వేస్తూ పట్టుకునే ప్రయత్నం చేసిన బాలిక??బాలికను తోసేసి పారిపోయారు. ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులను గురైయారు. ఉదయం పది గంటలకే దోంగలు రెచ్చి పోవడంతో భయభ్రాంతులకు గురయ్యారు.

## ముస్లీం సోదరులకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు

**సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల జిల్లా. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపు నియోజకవర్గంలో ముస్లింలకు సంబంధించిన అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో మజీద్, షాది ఖానా, కబ్రస్తాన్ వంటి సమస్యలను ఆయా గ్రామాల్లో ముస్లిం నాయకులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి, కట్టుబడి ఉందని ఆ దిశలో తాను కూడా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పుష్ప-2 కోసం నిర్విరామ కృషి

## - సమయానికి విడుదల చేసేలా టార్గెట్




ఆగస్ట్ 15న 'పుష్ప-2' చిత్రం విడుదల పక్కా అని తేదీ ప్రకటించినప్పటికీ ఇంకా విడుదల అనుమానమే అంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఎన్ని గాసిప్‌లు వచ్చినా సుకుమార్ మాత్రం ఆయన పనిలో ఆయన బిజీగా గడుపుతున్నారు. కారణం ఆగస్ట్ 15న సినిమాను ఎట్టి పరిస్థితుల్లో విడుదల చేయాలి. అదే ఆయన ముందున్న టార్గెట్. దాని కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారు. 'పుష్ప 2' ఆగస్టు 15న రాదని, ఆలస్యం అవుతుందని రకరకాల రూమర్లు వస్తున్నా అవేం పట్టించుకోకుండా ముందుకు పోతున్నారు లెక్కల మాస్టారు. పోస్టర్‌లోనూ, టీజర్‌లోనూ ఆగస్టు 15నే వస్తున్నాం అని కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. ఇచ్చిన మాటకు, అనుకున్న టైమ్‌కి తెరపై బొమ్మ పడాలని నిద్ర లేని రాత్రులు గడుపుతున్నాడు. 'పుష్ప-2' టీమ్ ఎంత కష్టపడుతోందంటే, ఒకటి కాదు, రెండు కాదు, మూడు టీమ్ లుఈ సినిమా కోసం పని చేస్తున్నాయి. పుష్ప ఫైట్, సాంగ్, ప్యాచ్ వర్క్ ఒకేసారి చిత్రీకరణ జరుగుతున్నాయి.

మూడు చోట్ల, మూడు టీమ్‌లతో ఒకే రోజు షూటింగ్ జరిగిన సందర్భాలు ఉన్నాయి. గత నెల రష్మిక యాగంటిలో చిత్రీకరణ చేస్తే, అదే రోజున రామోజీ ఫిల్మ్‌సిటీలో యాక్షన సీక్వెన్స్ జరిగాయి. ఎడిటింగ్ వర్క్ కూడా మూడు భాగాలుగా మూడు చోట్ల జరుగుతుందని తెలిసింది. మూడు చోట్లా.. సుకుమార్ అన్ని వ్యవహారాల్నీ కంట్రోల్ చేస్తున్నాడు. పగలు లేదు, రాత్రి లేదు. వర్క్ జరుగుతూనే ఉంది. సుకుమార్ కేవలం మూడు గంటలపాటే నిద్రపోతున్నారని చిత్ర బృందం చెబుతోంది. జూన్ చివరి వారంలో షూటింగ్ పూర్తి చేస్తే జులై మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసుకోవొచ్చు. ఆగస్టులో ప్రమోషన్లకు తిరిగే ఛాన్స్ ఉంది. 'పుష్ప' చిత్రానికి కూడా ఇలాగే జరిగింది. చివరి నిమిషం వరకూ పనులు జరుగుతున్నాయి. అందుకే ప్రమోషన్లకు పెద్దగా సమయం దొరకలేదు.

అయితే ఈసారి అలా జరగకుండా జాగ్రత్త తీసుకునే ప్రయత్నంలో ఉన్నారు సుక్కూ. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫవాద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ, అనసుయా, సునీల్ కీలక పాత్రధారులు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.


## కామెడీ ,హారర్ థ్రిల్లర్‌గా సాగిన

# గీతాంజలి మళ్ళీ వచ్చింది



అంజలి సినీ కెరీర్‌లో దక్కిన భారీ విజయాల్లో 'గీతాంజలి' ఒకటి. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా అప్పట్లో సినీప్రియుల్ని బాగా ఆకట్టుకుంది. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సిద్ధమైంది. 'గీతాంజలి' సినిమా తీసి తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా సత్తా చాటిన శ్రీను అలియాస్ శ్రీనివాస్ (శ్రీనివాస్ రెడ్డి) ఆ తర్వాత హ్యాట్రిక్ ఫ్లాప్‌లు ఇస్తాడు. ఫలితంగా చేతిలో అవకాశాలు లేక ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంటాడు. ఈ క్రమంలోనే పొట్టకూటి కోసం వైజాగ్‌లో ఉంటున్న తన మిత్రుడు అయాన్ (సత్య)ను హీరో చేస్తానని చెప్పి మోసం చేస్తూ ఉంటాడు. ఒకరోజు హైదరాబాద్ వచ్చిన అయాన్.. తాను మోసపోయానని అర్థమై శ్రీను పరిస్థితి చూసి ఏమీ చేయలేకపోతాడు. అప్పుడే అయాన్, శ్రీనులతో పాటు తన సహ రచయితలు ఆరుద్ర (షకలక శంకర్), ఆత్రేయ (సత్యం రాజేష్) గ్యాంగ్ ఓ ఆలోచన చేస్తారు. ఇండస్ట్రీకి దూరంగా వెళ్లిపోవాలని నిర్ణయం తీసుకుంటారు. సరిగ్గా అప్పుడే ఊటీలో ఉండే విష్ణు రిసార్ట్స్ యజమాని విష్ణు (రాహుల్ మాధవ్) మేనేజర్ నుంచి శ్రీనుకు ఓ ఫోన్ వస్తుంది. తనతో ఓ హారర్ థ్రిల్లర్ సినిమా నిర్మిస్తానని చెప్పి.. ఓ కథను శ్రీను గ్యాంగ్ చేతిలో పెడతాడు. కాకపోతే ఆ కథను తాను కొన్న సంగీత్ మహల్‌లోనే చిత్రీకరించాలని షరతు పెడతాడు. ఆ కథ కోసం నాయికగా అంజలి (అంజలి)ని తీసుకోమని సూచిస్తాడు. వాళ్లంతా విష్ణు మాట ప్రకారమే సినిమాని ఆ మహల్‌లోనే తీసేందుకు సిద్ధమై అక్కడ అడుగు పెడతారు. మరి ఆ మహల్‌లోకి అడుగు పెట్టిన అంజలి, శ్రీను గ్యాంగ్‌కు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? విష్ణు తన సినిమాని ఆ మహల్‌లోనే చిత్రీకరించాలని ఎందుకు పట్టుబట్టాడు? తన చిత్రాన్ని అంజలి, శ్రీనుల చేతుల్లోనే ఎందుకు పెట్టాడు? వీళ్ల కోసం గీతాంజలి ఆత్మ మళ్లీ ఎందుకు తిరిగొచ్చింది? అన్నది మిగతా కథ. 'గీతాంజలి' చిత్ర విజయానికి ప్రధాన కారణం అందులోని భయం.. వినోదంతో పాటు చక్కటి ఎమోషన్సే. అయితే 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' విషయానికొస్తే.. కథలో బలమైన ఎమోషన్స్ ఎక్కడా కనిపించవు. పూర్తిగా వినోదాన్ని.. కొంత వరకు హారర్ ఎలిమెంట్స్‌ను నమ్ముకొని చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. ఇది ప్రేక్షకుల్ని అక్కడక్కడా భయపెడుతూనే ఆద్యంతం కడుపుబ్బా నవ్వించింది. నిజానికి ఇలా నవ్విస్తూ ఏ కథ చెప్పినా ప్రేక్షకులు లాజిక్కులు పట్టించుకోకుండా దాన్ని ఆస్వాదించే ప్రయత్నం చేస్తుంటారు. అదే ఈ చిత్ర విషయంలోనూ మరోసారి నిరూపితమవుతుంది. ఈ సీక్వెల్ కథ తొలి భాగంతో ముడిపడి ఉన్నప్పటికీ.. ఆ సినిమా చూడని వాళ్లకు సైతం తేలికగా అర్థమయ్యేలాగే ఉంటుంది. శ్రీను గ్యాంగ్‌కు విష్ణు సినిమా అవకాశం ఇవ్వడం.. దానికోసం వాళ్ల బృందంతో తను ఊటీకి వెళ్లడంతోనే అసలు కథ మొదలవుతుంది. ఇక ఆ తర్వాత వచ్చే సంగీత మహల్ ఎపిసోడ్ కథను హారర్ కోణంలోకి తీసుకెళ్తుంది. ఆ మహల్ చరిత్ర... అందులోని నటరాజశాస్త్రి కుటుంబ నేపథ్యం.. వాళ్లు దెయ్యాలుగా మారిన తీరు.. ఆ తర్వాత ఆ మహల్‌లో జరిగే ప్రేమజంటల హత్యలు.. అన్నీ థ్రిల్లింగ్‌గా అనిపిస్తాయి. దీంతో ఆ దెయ్యాల కొంపలో శ్రీను, అంజలి గ్యాంగ్ సినిమా చిత్రీకరణ ఎలా జరుపుతారా? అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మొదలవుతుంది. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై ఆసక్తిరేకెత్తించేలా ఉంటాయి. నిజమైన దెయ్యాల్ని జూనియర్ ఆర్టిస్ట్‌లని శ్రీను అందర్నీ నమ్మించడం.. వాళ్లని మలయాళీ మెథడ్ ఆర్టిస్ట్‌లుగా భావించి అంజలి, అయాన్, కెమెరామెన్ కిల్లర్ నాని (సునీల్) వారితో వ్యవహరించే తీరు కడుపుబ్బా నవ్విస్తుంది. ముఖ్యంగా తన గదిలో ఉన్న ఆడ దెయ్యానికి ఎన్ని రకాలుగా ఏడవొచ్చున్నది సత్య చేసి చూపించిన తీరు హిలేరియస్‌గా పేలింది. అలాగే కిల్లర్ నానిగా దెయ్యం నటరాజ శాస్త్రితో సునీల్ చేసే హంగామా కూడా బాగా నవ్వులు పూయిస్తుంది. ÷-లకైమాక్స్ ముందు వరకు వీరి సినిమా చిత్రీకరణ సందడితోనే కథనమంతా సరదా సరదాగా సాగిపోతుంది. అంతా తమ తమ పాత్రలకు న్యాయం చేశారు. ఇక అయాన్‌గా సత్య.. సినిమాటోగ్రాఫర్ నానిగా సునీల్ కడుపుబ్బా నవ్వించారు. వీరి పాత్రలు సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ తర్వాత సత్య మరింత చెలరేగిపోయాడు. తను తెరపై కనిపించిన ప్రతిసారీ థియేటర్ నవ్వులతో ఊగిపోతుంది. దెయ్యాలుగా రవిశంకర్, ప్రియ ఓవైపు భయపెడుతూనే.. మరోవైపు నవ్వించారు. ప్రతినాయకుడిగా విష్ణు పాత్రలో కనిపించిన రాహుల్ మాధవ్ నటన ఆకట్టుకుంటుంది. కోన వెంకట్ రాసుకున్న కథలో పెద్దగా మలుపులు, మెరుపులు లేవు. కాకపోతే దాన్ని వినోదభరితంగా తెరపై చూపించిన తీరు.. ట్రెండ్‌కు తగ్గట్లుగా రాసిన సంభాషణలు సినిమాకి కొత్తదనాన్ని అందించాయి. దర్శకుడిగా శివ తన పాత్రకు న్యాయం చేసే ప్రయత్నం చేశారు.

## విజయ్ తాజా చిత్రం ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్




కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'. ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదిలావుంటే రంజాన్ కానుకగా విజయ్ అభిమానులకు గుడ్ న్యూస్ అందించారు మేకర్స్. తాజాగా ఈ సినిమా విడుదల తేదీ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు విజయ్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రష్యాలో జరుపుకుంటుంది. రష్యాలో విజయపై యాక్షన్ సీన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

# నాని సరసన భాగ్యశ్రీ భోర్సే



ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టాలీవుడ్ హీరో ఎవరంటే ఫస్ట్ గుర్తొచ్చే పేరు నేచురల్ స్టార్ నాని. గతేడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ఇటీవలే హాయ్ నాన్న లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మరో హిట్ అందుకున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం నాని వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్‌లో ఉండగానే నాని మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేసినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఓజీ దర్శకుడు సుజీత్‌తో తన తదుపరి సినిమాను చేయనున్నాడు నాని.
ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో నాని సరసన టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ భోర్సే నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై భాగ్యశ్రీ భోర్సేతో సంప్రదింపులు జరపగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. భాగ్యశ్రీ భోర్సే ప్రస్తుతం రవితేజ హీరోగా వస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు విజయ దేవరకొండ జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో వస్తున్న మూవీలో కూడా భాగ్యశ్రీ భోర్సే ఎంపికయినట్లు సమాచారం. కాగా ఈ రెండు ప్రాజెక్ట్‌లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## మురుగుదాస్ మూవీ పేరు సికిందర్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో ఓ మూవీ రానున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. రంజాన్ కానుకగా సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండగా.. ఈ చిత్రానికి 'సికందర్'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాను 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. బాలీవుడ్ టాప్ స్టార్ సల్మాన్ ఖాన్, సౌత్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతోంది. రంజాన్ సందర్భంగా ఈ సినిమా టైటిల్ ఎనౌన్స్ చేశారు మూవీ మేకర్స్. ఈ సినిమాకు సికందర్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. సాజిద్ నదివాలా నిర్మిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది రంజాన్ పండుగకు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఇంకా ఎవరెవరు నటిస్తున్నారు, టెక్నికల్ టీమ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు.

## ఫ్యామిలీ స్టర్‌పై నెగెటివ్ ప్రచారం

### - ఫిర్యాదు వార్తలను తోసిపుచ్చిన దేవరకొండ




'ఫ్యామిలీస్టార్'పై నెగెటివ్ రివ్యూలు ఇస్తున్న వారిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వచ్చిన వార్తలకు నటుడు విజయ్ దేవరకొండ స్పందించారు. ఆయా కథనాల్లో ఎలాంటి నిజం లేదన్నారు. నెట్టింట వైరల్‌గా మారిన ఫొటో ఇప్పటిది కాదన్నారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్' ఎన్నో అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలు అందుకుంది. ఇదిలా ఉండగా, సినిమా విడుదలకు విజయ్ దేవరకొండపై విమర్శలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో పలువురు నెటిజన్లు ట్రోలింగ్ చేశారు. దీనిపై విజయ్ టీమ్ మాదాపూర్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసింది. ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో ప్రతికూల కామెంట్స్ చేస్తున్నారని తెలిపింది. ఆ పోస్టుల ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ క్రమంలోనే విజయ్ సైతం పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారంటూ ఓ ఫొటో బుధవారం చక్కర్లు కొట్టింది. దీనిపై ఆయన్ని సంప్రదించగా.. ఆ ప్రచారంలో నిజం లేదని స్పష్టతనిచ్చారు. అది ఇప్పటి ఫొటో కాదని.. కొవిడ్ సమయంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు దిగినప్పటిదన్నారు.

# నీటి మాఫియా ఆగడాలపై చర్యలేవి

- నిద్రమత్తులో మున్సిఫల్, రెవెన్యుశాఖాధికారులు
- యధేచ్ఛగా అక్రమ నీటి వ్యాపారాలు
- చెరువులు కుంటల్లో అక్రమ బోర్లు వేసి నిర్విరామంగా నీటిని తోడేస్తున్నారు
- నిబందలను తుంగలో తొక్కి బోర్లు వేయడమేకాక ఉచిత విద్యుత్ సౌకర్యం సైతం పొందుతున్న వైనం
- నీటి వ్యాపారాలపై వచ్చే పిర్యాధులపై అమాయకంగా నిద్ర నటిస్తున్న అధికారులు
- బోర్ల నుండి నిర్విరామంగా 24 గంటలు నీటిని తోడేస్తున్న దళారీలు - కోట్లలో సాగుతున్న నీటి మాఫియా దందాలు






**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి పోతుండడంతో ఏర్పడే నీటి ఎద్దడిని తమకు అనుకూలంగా మార్చుకొని రెచ్చిపోతున్న నీటి మాఫియా కోరలు చాస్తుంది. భూగర్భ జలాలను బోర్ల నుండి ఇష్టారాజ్యంగా తోడేస్తున్న ఈ నీటి జలగల వ్యాపారాలు కోట్లకు పడగలెత్తాయి. ఇక వేసవికాలం వచ్చిదంటే చాలు వీళ్లకు కాసుల పంటే. ఐతే ఇదంతా ఏదో రహస్యంగా జరుగుతున్న వ్యవహారం కాదు. కాని ఎందుకనో ఈ దందా మన అధికారుల కళ్లకు మాత్రం కనిపించడం లేదు. చెరువులు, కుంటలు, పంటపొలాలు ఏవైనను సరే నీటి వసతి ఉన్న ప్రాంతాలైతే చాలు. వెంటనే అక్కడ వాలిపోతు ఆయా అడ్డాలలో భూమికి తూట్లు పొడుస్తు అక్రమంగా బోర్లు వేసి ప్రతి రోజు వందల కొద్దీ ట్యాంకర్లతో వేలాది లీటర్ల నీళ్లు అమ్ముతు వ్యాపారం చేస్తున్నారు. అక్రమ బోర్లతో జలవనరులను జలగల్లా పీల్చేస్తు కోట్లకు పడగలెత్తుతున్నను ఈ దారుణాన్ని అడిగే నాథుడే లేడు. అయితే ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప కన్నెత్తి చూడరు, కన్నెర్ర చెయ్యరు. ఎందుకంటే ఎవరికి చేరాల్సిన సొమ్ము వారికి చేరేవేసే వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుండడమే కారణం. నగరంలోని చెరువులు, కుంటలలో జరుగుచున్న నీటి దందాలపై పిర్యాదులు వస్తున్నను రెవెన్యూ యంత్రాంగంలో కదలిక లేదు. నగర శివారు ప్రాంతాలను చెరపట్టి నీటి దందాలు చేస్తున్న మాపియాపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ముందుకు రాకపోవడంపై విమర్శలు గుప్పుమంటున్నాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగర శివారు ప్రాంతాలలో జనావాసాలు పెరిగినంత వేగంగానే నీటి ఎద్దడి పెరిగింది. దీంతో ఆయా ప్రాంతాలపై నీటి మాఫియా పడగ విప్పడంతో నీటి దందా జోరుగా సాగుతుంది. అలాగే నగర శివారు ప్రాంతాలలోని పంట పొలాల్లో నీటి మాఫియా అడ్డగోలు వ్యాపారం సాగిస్తోంది. పగలు రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలు బోర్లు నడుస్తూనే ఉన్నాయి. రోజు వందలాది ట్యాంకర్లు నీరు నింపుకొని నిర్విరామంగా పరిసర ప్రాంతాల్లో వ్యాపారం సాగిస్తున్నారు. చెరువులు, కుంటల చుట్టుపక్కల బోర్లు వేయరాదన్న నిబంధనను పాతరేస్తున్నా ఆధికారుల్లో చలనం లేక పోగ పరోక్షంగా సహకరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇక నీటి దందాలపై ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురిచేసి నయానో భయానో నోర్లు నొక్కేస్తున్నారు. అసలు చెరువుల్లో బోర్లు వేయడంపై ఉన్న నిషేధాన్ని ఉల్లంఘించడమే కాక వాటిని వ్యవసాయ కనెక్షన్లుగా చూపిస్తు ప్రభుత్వం అందించే ఉచిత నిరంతర విద్యుత్ పథకం కూడా వర్తింపచేయడంలో ఆధికారుల పాత్రపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తున్న ఉచిత విధ్యుత్ పథకాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్న నీటి మాఫియాపై చర్యలేవని ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కళ్ల ముందు ఇంత బహిరంగంగా నీటి దందా జరుగుతున్నా అధికార యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుందని, ప్రధాన రహదారులపై నీటి ట్యాంకర్లు తిరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదని మున్సిఫల్, రెవెన్యూ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినను ఫలితం లేదని ఎంతో అమాయకంగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని సమాధానం వస్తుంది. తప్ప చర్యలు లేవు. తమ కళ్లెదుటే నిబంధనలు ఉల్లంఘిస్తు భూగర్భా జలాన్ని తోడేస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు నిద్ర నటిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అక్రమ నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని నీటి మాఫియా ఆగడాలకు చెక్ పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నిమ్స్ హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డు దౌర్జన్యం

- మద్యం సేవించి విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు
- అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన కరువు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ సెక్యూరిటీ గార్డుల దౌర్జన్యం రోజురోజుకు మితిమీరిపోతుంది. రోగుల బంధువులతో రోగులతో వాళ్లు ప్రవర్తించే తీరు విస్మయాన్ని కలిగిస్తుంది. ఒక్కొక్కసారి ఏకంగా గుండాయిజం చేస్తున్నారు. ఇక పార్కింగ్ సిబ్బంది పరిస్థితి మరి దారుణం ఏకంగా దాడులకే పాల్పడుతున్నారు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి ఏం పీకలేరు అంటూ సంబోధించడం వారికే సాధ్యం. నిమ్స్ నిర్వహణలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు.బుధవారం రాత్రి 10.30 పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రి అత్యవసర బవన ద్వారం దగ్గర మద్యం సేవించి విదులు నిర్వహిస్తున్న ఓ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు, ఒక ముస్లిం మహిళ మీద విరుచుకు పడడం తో పక్కానే ఉన్నా మరి కొందరు ప్రజలు సముదయించడనికి ప్రయత్నించగా వాల్ల మీద సైతం దాడికి ప్రయత్నం చేసాడు, ప్రక్కనే విధులు నిర్వహిస్తున్న అదికారికి సమాచారం ఇవ్వగా అతను కూడ బాధ్యత మరిచి దురుసుగా సమాధానం ఇవ్వడం విడ్డూరంగా మారింది. అక్కడ ఉన్నా ప్రజలు సదరు సెక్యూరిటీ గార్డు మద్యం సేవించాడని శ్వాస విశ్లేషణ పరీక్ష చేసి చర్యలు తీసుకోమని అడగగా, మీరూ ఇక్కడ చేసేది ఎమ్ లేదు అంటూ తోసి వేసి ఆ సెక్యూరిటీ గార్డు నీ లోపలికి పంపడం జరిగిందనీ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నిమ్స్ డైరెక్టర్ స్పందించి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా సెక్యూరిటీ గార్డ్ పై చర్యలు తీసుకొని హాస్పిటల్ విలువలను కాపాడవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఒక్కటే కోటర్ సీసా తాగిన సార్ నేను నడుపుతా

- టైర్ ఎందుకు దండగ వీల్ (డెక్స్) ఉందిగా అండగా
- తక్షణమే స్పందించిన బ్లూ కోల్ట్స్

పోలీసులు అభినందించిన ప్రయాణికులు



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** ట్రాలీ ఆటో టైర్ లేకుండా అతి వేగంగా ప్రధాన రహదారిపై మెలికలు తిరుగుతూ వెళ్తుంది. సాయంకాలం చీకటి పడుతుంది. ఎంతోమంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ట్రాలీ ఆటో అలా వెళ్లడాని చూసినవారు మాకెందుకు అని కొంతమంది వెళుతున్నారు. టైర్ లేకుండా వెళ్తుంది అని మరి కొంతమంది అనుకుంటూ ఉన్నారు. పెద్దూరు సమీపంలో ట్రాలీ ఆటోను గమనించిన 108 పైలెట్ శ్రీకాంత్ ఆటోను అడ్డుకున్నాడు. ఇలా ఎందుకు వెళుతున్నావ్. రోజు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. నీవల్ల అమాయకులు చనిపోవాలా అని ప్రశ్నించాడు. రోజు ఎంతో మంది ప్రమాదాల బారిన పడుతున్నారని ఇలా నడపడం పద్ధతి కాదు అని హెచ్చరించాడు. అంతలోనే సమాచారం అందుకున్న బ్లూ కోల్ట్స్ పోలీసులు రవి, చంద్రమౌళి తక్షణమే అక్కడికి చేరుకున్నారు. అలా ప్రయాణించడం సురక్షితం కాదు అని, మద్యం తాగి ఉన్నావు వాహనాన్ని పక్కన నిలుపు అని కానిస్టేబుళ్లు అనడంతో లేదు సార్ నేను నడుపుతాను. ఒక్కటి కోటర్ సీసా తాగిన బండి ఈడ పెట్టి పోతే నా పెళ్ళాం తిడుతుంది అని పోలీసులతో అనడంతో కానిస్టేబుల్ రవి అతనితో ఉండి, మరో కానిస్టేబుల్ చంద్రమౌళి అతడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను తీసుకువచ్చి అతని సురక్షితంగా ఇంటికి పంపి ట్రాలీ ఆటోకు తాళం వేసి ఉదయం పోలీస్ స్టేషన్ కు రమ్మని చెప్పి పోలీసులు వెళ్లారు. తక్షణమే స్పందించి, సహనంతో సర్ది చెప్పిన బ్లూ కోల్ట్స్ పోలీసులు రవి, చంద్రమౌళిని ప్రజలు అభినందించారు.

# ఇది అక్రమమైతే మరి దీని సంగతేంటి.?

## - కాంగ్రెస్ నాయకుడికి ఒక న్యాయం సామాన్యుడికి మరొక న్యాయమా.?



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం లో ఎంత జోరుగా అక్రమ కట్టడాలు సాగుతున్నాయో అంతే జోరుగా రాజకీయం కూడా రసవత్తరంగా మారుతొంది. సామాన్యుడు



ఇల్లు కడితే చట్టం మాట్లాడే టౌన్ ప్లానింగ్ అధికారులు రాజకీయ నాయకుడు అక్రమ నిర్మాణం సాగిస్తున్న మౌనం వహిస్తారు అది కూడా కేవలం అధికార పార్టీ నాయకుడికి మాత్రమే ఈ మినహాయింపు ఉంటుంది. అక్రమ కట్టడాలు అధికార పార్టీ కాకుండా ఇతరులు ఎవరు నిర్మించిన అయితే ముక్కు పిండి లంచాలు వసూలు చేస్తారు లేకపోతే అక్రమ నిర్మాణాల పేరుపై కూల్చివేస్తారు ఇదే మల్కాజిగిరిలో నడుస్తున్న కూల్చివేతల ట్రెండ్. అధికార పార్టీ నాయకుడు పేరు చెప్పుకుంటూ కొందరు అధికార పార్టీ కార్యకర్తలు యదేచ్చగా అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారు దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోరు, అంతేకాదు ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అధికారులు సదురు వ్యక్తికి సలహాలు సూచనలు ఏకంగా అధికారులే సలహాలు ఇస్తారు. కొద్దిరోజుల క్రితం మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నేరేడ్మెట్ మధురానగర్ లో ఉన్న అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసిన సంఘటన అందరికీ తెలిసిందే తర్వాత వినాయక నగర్ రహదారిపై ఉన్న మరో అక్రమ కట్టడాన్ని కూడా పాక్షికంగా కూల్చివేశారు. ఈ చర్యలు వెనుక ఒక అధికార పార్టీ నాయకుడు హస్తమున్నట్లు మల్కాజిగిరి ప్రజలు గుసగుసలాడుతున్నారు. తమ పార్టీ కార్యకర్తలు ఎలాంటి నిర్మాణాలు చేసినా అధికారులకు ఫోన్ చేసి మరి బెదిరించే నాయకుడు ఇతర పార్టీ నాయకులు ఉన్నారని తెలవగానే రాజకీయ కక్ష సాధింపు చర్యలతో వాటిని కూల్చే వరకు వదిలిపెట్టడని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.



ఇప్పుడు మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏ పని సాగాలన్న సదరు నాయకుడు ఫోన్ చేస్తే మాత్రమే అధికారులు ఎలాంటి లంచాలు తీసుకోకుండా చక చక పని చేసి పెడతారు, లేని పక్షాన అధికారులకు ఎక్కడలేని చట్టం గుర్తుకు వచ్చి చట్టం పేరు చెబుతూ లక్షలలో లంచాలు దండుకుంటున్నారు. వినాయక నగర్ 137 వ డివిజన్లోని దీన్ దయాల్ నగర్ లో వెలుస్తున్న ఈ అక్రమ కట్టడం వెనుక పెద్ద కథనే ఉంది, నిజానికి ఈ అక్రమ నిర్మాణం వెనుక ఒక రాజకీయ నాయకుడి హస్తం ఉంది కానీ ఎన్ని ఫిర్యాదులు వచ్చినా టౌన్ ప్లానింగ్ అధికారులకు దీనిపై చర్యలు తీసుకోవడానికి ధైర్యం చాలడం లేదు. కోర్ట్ స్టే పేరు చెబుతూ అధికారులు కాలయాపం చేస్తూ పరోక్షంగా సంబంధిత రాజకీయ నాయకుడికి పూర్తిగా సహకరిస్తున్నారని చెప్పకనే చెబుతున్నారు. ఇలాంటి రాజకీయం ఇప్పటివరకు మేము ఎప్పుడూ చూడలేదని స్థానికంగా ఉండే బిల్డర్లు ప్రతిపక్ష నాయకులు వాపోతున్నారు. అక్రమ కట్టడాలపై ఎన్ని కథనాలు సాక్షాలతో సహా అందిస్తున్న కూడా అధికారులు కేవలం కొన్నిటిపై మాత్రమే అది కూడా ప్రతిపక్ష నాయకులు, వారికి సంబంధించిన వారిపై మాత్రమే కక్ష సాధింపు చర్యలుగా చట్టం పేరు చెబుతూ ఇష్టరాజ్యంగా కూల్చివేతలు చేపడుతున్నారు. ఇదే మాట గనక నిజం కాకపోతే దీన్ దయాల్ నగర్ లో అక్రమంగా వెళుతున్న ఈ అక్రమ కట్టడాన్ని అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది



గతంలో పోలీస్ పహారాతో నేరేడ్మెట్ లో కూల్చివేసిన అక్రమ నిర్మాణం

### లంచాలకు మారుపేరుగా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అంటేనే లంచాలకు మారుపేరుగా మారారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డిసిపి శ్రీనివాస్ యాదవ్, సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ లంచాలు అంటే చాలు ఎలాంటి అవినీతి అక్రమాలకైనా దిగజారిపోతారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ ఈ అధికారుల అవినీతి అంతా ఇంతా కాదు ఇప్పటికే కోట్లు కూడా పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి ఏది ఏమైనా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు జీతాల కంటే లంచాలలే కోట్లలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో.?

# పదేళ్లు సీఎంగా రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు ఎవరూ లేరని స్పష్టం
- బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలిచినా దేనికైనా సిద్ధం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**నల్గొండ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలను ఎవరూ లేరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన్ను సృష్టించిందే బీజేపీ అని విమర్శించారు. నల్లగొండలో మీడియాతో మాట్లాడిన కోమటిరెడ్డి కులాలు మతాల మధ్య గొడవలు పెట్టాలని బీజేపీ చూస్తుందని ఆరోపించారు. 370- 400 సీట్లు వస్తాయని బీజేపీ నేతలు అంటున్నారని అది వారికి కలగానే మిగిలిపోతుందని చెప్పారు. కాంగ్రెస్‌లో ఐదు గ్రూపులు ఉన్నాయని బీజేపీ ఎమ్మెల్యే, శాసనసభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి అనటం తప్పు అని అన్నారు. తాము ఏకనాథ్ షిండేలు కాదని ఎమ్మెల్యేలను కొని ఏక్ నాథ్ షిండేలను సృష్టించింది బీజేపీనేనని అన్నారు. ఐదేళ్లు కాదు మొత్తం 10 ఏళ్లు రేవంత్ రెడ్డే తెలంగాణకు సీఎంగా ఉంటారన్నారు. ప్రతిసారి మహేశ్వర్ రెడ్డి తన పేరు, ప్రస్తావన తీసుకొస్తున్నారని అది సరైంది కాదని అన్నారు. బండి సంజయ్‌ను కాదని కిషన్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎందుకు నియమించారో మహేశ్వర్ రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. ఇక బీఆర్ఎస్ పార్టీపైనా కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు అన్న మాజీ మంత్రి హరీష్ రావు మాటల్ని తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఆ పార్టీకి లీడర్లు, కార్యకర్తలు లేరని అభ్యర్థులు దొరకని పరిస్థితి ఉందన్నారు. హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు ఏదైనా మాట్లాడే ముందు ఆలోచించుకోవాలని హితవు పలికారు. 39 సీట్లకే పరిమితం చేసిన బీఆర్ఎస్ లీడర్లకు ఇంకా జ్ఞానోదయం కావట్లేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ 14 లోక్‌సభ సీట్లను గెలవబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588